Andhra Janatha Hyderabad 4 పేజీలు 7 నయాపైసలు

200268

ఆంధ్రజనత

సంపాదకుడు: కె.యస్. సుబ్రహ్మణ్యం

సంపుటి 5 హైదరాబాద్, శనివారం, 25-7-1959 సంచిక 31

ఆంధ్ర జనత
చందా వివరాలు
సంవత్సరానికి రు. 27-00
ఆరు నెలలకు రు. 14-00
మూడు నెలలకు రు. 7-00
మేనేజరు,
ఆంధ్రజనత

ఐ.ఎన్.టి.యు.సి. సభ్యుని హత్య

త్రివేంద్రం, జూలై 24

ఐ.ఎన్.టి.యు.సి. కార్యకర్త అని చెప్పబడుతున్న చదలాక్ కుంజప్పను గత మంగళవారం నాడు రాత్రి పాలైలో ఎవరో హత్య చేసినట్టు అధికారికంగా తెలిసినది.

పూవరాని చర్చి వద్ద ఈ సంఘటన జరిగినది. ఎవరో కొందరు ఒక కారులో కుంజప్పను వెంటాడి, ఒక చోట ఆయనను పట్టుకొని, తెప్పలు కొట్టి, కత్తితో పొడిచి చంపేసినట్టు తెలుస్తున్నది. వివరాలు తెలియలేదు.

కేరళలో తిరిగి ఎన్నికలు జరపటమే ఉత్తమ పరిష్కార మార్గం

హైదరాబాద్‌లో ఈ నెల 20వ తేదీన "లఘు పరిశ్రమలకు పెట్టుబడులు" అనే విషయంపై జరిగిన చర్చాగోష్ఠిని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రారంభించినప్పటి దృశ్యం

చిన్నతరహా ఉక్కు కర్మాగారాల స్థాపన

భారత ప్రతినిధి వర్గం సిఫార్సులు

న్యూఢిల్లీ, జూలై 24

ప్రయోగాత్మక చర్యగా దేశంలో చిన్న తరహా ఉక్కు కర్మాగారాలను స్థాపించాలని చైనాలో పర్యటించి వచ్చిన భారత ఉక్కు పరిశ్రమ ప్రతినిధివర్గం ప్రభుత్వానికి సిఫార్సు చేసినది.

కేంద్ర ప్రభుత్వానికి ప్రతినిధివర్గం సమర్పించిన నివేదికలోని ప్రధానమైన అంశాలు నేడు ప్రకటించబడ్డాయి. చిన్నరకం కొలిమిలను "సైడ్ బ్లోయింగ్ కన్వర్టర్లు"ను స్థాపించటానికి దేశంలో అనేకాలు గలవని ప్రతినిధివర్గం సూచించినది. చైనాలో ఉన్నటువంటి కర్మాగారాలు మోస్తరుగానే ఇక్కడ కూడా ఏర్పాట్లు చేయవచ్చునని ప్రతినిధివర్గం నివేదికలో పేర్కొన్నది.

ప్రతినిధివర్గం గత మార్చి 12వ తేదీన చైనా పర్యటన జరిపినది. పెకింగ్, షాంగ్‌హై నగరాలలో సహా మరికొన్ని ప్రధాన కేంద్రాలను ప్రతినిధివర్గం సందర్శించినది.

ప్రాంతీయ సంఘ సమావేశం

హైదరాబాదు, జూలై 24

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘ వార్షిక సమావేశం జూలై 26వ తేదీ సాయంకాలం 4 గంటలకు అసెంబ్లీ హాల్‌లో జరుగుతుంది.

For Comfortable
BOARDING & LODGING
at Moderate Charges
The ROYAL HOTEL
NAMPALLY HYD'BAD-DN.
అందరికీ అన్ని విధాల సౌకర్యం
బోర్డింగ్, లాడ్జింగ్
మీ స్వంత ఇళ్లలో ఉన్నట్లనిపిస్తుంది రుచికరమైన ఆహారం, ధారాళంగా గాలివచ్చే గదులు, సమంజసమైన ఛార్జీలు మా ప్రత్యేకతలు
ది రాయల్ హోటల్
నాంపల్లి, రైల్వే స్టేషన్ ఎదుట
హైదరాబాద్
ఫోన్ నెం: 84462, 84469
Khan & Sons

మూసీ వరదల వల్ల సోలిపేట గ్రామానికి ప్రమాదం

సోలిపేట, జూలై 24

నల్లగొండ జిల్లాలో మూసీప్రాజెక్టు నిర్మించి బరుతున్న ప్రాంతాలలో నీరు నిలవకొన్ని గ్రామాలు మునిగిపోయే ప్రమాదం ఏర్పడినది.

సోలిపేట ప్రజలు గ్రామాన్ని ఖాళీ చేసి మరో ప్రాంతానికి వెళ్ళాలని వారి నోళ్ల ప్రకారం అనేకాలు వచ్చాయి. గ్రామస్థులంతా మీద ప్రజలు కావటం వల్ల కొత్త చోటుకు వెళ్ళడం కష్టతరమౌతున్నది. ఇళ్ళు కట్టడానికి చూపబడిన ప్రాంతానికి బస్సు వెళ్లే వసతి కూడా లేదు. రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి, ఇరిగేషన్ మంత్రి శ్రీ వి. నరసింగరావుగార్లకు సోలిపేట ప్రజలు తగు సౌకర్యాలు కల్పించవలసిందిగా విజ్ఞప్తి చేసారు. సమస్యను వారు మానుభూతితో పరిశీలించగలమని మంత్రులు హామీ ఇచ్చారు.

వాతావరణం

హైదరాబాద్, జూలై 24

ఉదయం 8-30 గంటలవరకు వాతావరణమిక్కడ తెలంగాణాలో అక్కడక్కడ ఇతర ప్రాంతాలలో సామాన్య వర్షం. కనిష్ఠ ఉష్ణోగ్రత 14 సెంటీమీటర్లు, గరిష్ఠం 12 సెంటీమీటర్లు. భద్రాచలం రోడ్డులో 5 సెంటీమీటర్లు, హనుమకొండలో 3 సెంటీమీటర్ల వర్షం కురిసినది.

జంటనగరాలకు జూలై 26వ తేదీ సాయంకాలంవరకు సూచన: అప్పుడప్పుడు ఒకటిరెండు జల్లులు.

రాష్ట్రమంతటికి జూలై 26వ తేదీ సాయంకాలంవరకు సూచన: అన్ని జిల్లాలలోను కొద్దిపాటివర్షం కురుస్తుంది.

న్యూయార్కు పత్తి

న్యూయార్క్, జూలై 24

ప్రారంభ ధర	32.88
ముగింపు ధర	32.88

"డ్రైయినేజి కార్మికుల సమ్మె నిర్హేతుకం"

వెంటనే విరమించాలని కమిషనర్ విజ్ఞప్తి

("ఆంధ్రజనత" విలేఖరి)

హైదరాబాద్, జూలై 24

గత నాల్గురోజులుగా సమ్మెనేర్పుపడ్డ హైదరాబాద్ కార్పొరేషన్ డ్రెయినేజి కార్మికులు మరోసారి సాయంకాలం మునిసిపల్ కార్పొరేషన్ ఆవరణలో ఆందోళనగా ప్రవేశించటానికి ప్రయత్నించగా పోలీసులు వారిని బయటకు నెట్టివేశారు.

సమ్మెదారులు లోపల ప్రవేశించటానికి జరిపిన ప్రయత్నంలో ఒక కానిస్టేబుల్‌కు గాయాలుతగిలాయి. సమ్మెదారులను బయటకు నెట్టివేయటానికి పోలీసులు లాఠీలను ఉపయోగించలేదని పోలీసు అధికారులు చెప్పారు. కాని డ్రెయినేజి కార్మిక నాయకుడు శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డిమాత్రం పోలీసులు లాఠీప్రయోగంచేశారని, అందుకు ఐదుగురు కార్మికులు గాయపడినారని అన్నారు.

హనుమంతరావు కమిటీ సిఫార్సులకు అనుగుణంగా పరిశీలించి స్థాయీసంఘం కార్పొరేషన్‌కు ఇదివరకే సిఫార్సు చేసి ఉన్నందున కార్మికులు సమ్మె జరపటం నిర్హేతుకమని మునిసిపల్ కమిషనర్ శ్రీ సి. ఎస్. శాస్త్రి అన్నారు. సమ్మె విరమించాలని ఆయన కోరారు. కార్మికులకు 1959 ఆగస్టునుంచి వేతనాలు లెక్కకట్టి ఇవ్వటానికి అంగీకరించబడినదని బకాయి వచ్చేనెల వారికి మొత్తాలు ఇవ్వబడగలవని ఆయన అన్నారు. ఈ పరిస్థితులలో సమ్మె వెంటనే విరమించాలని, లేనిపక్షంలో వారిపై తగుచర్యలు గైకొనవలసి వస్తుందని ఆయన అన్నారు.

కార్పొరేషన్ ఈ రోజున జారీచేసిన ఒక పత్రికా ప్రకటనలో "డ్రెయినేజి కార్మికులు సమ్మె నిర్హేతుకమని ప్రకటించినది.

కార్పొరేషన్ హనుమంతరావు కమిటీ సిఫార్సులను ఎన్నడూ తోసివేయలేదని ఈ ప్రకటనలో తెల్పబడింది. ఆ సిఫార్సులను అనుసరించి నట్టయితే వారి జీతాలు క్రింద 19,233 రూపాయలు తరువాత ప్రతి సంవత్సరం 10,513 రూపాయలు ఇవ్వవలసి ఉంటుంది. ఆ వేతనాల పెంపుదల స్థాయీసంఘం మంజూరు ఇవ్వవలసిన మొత్తాలను మంజూరు చేయవలసినదిగా కార్పొరేషన్ కు సిఫార్సు చేసినదని అందువల్ల కార్మికుల సమ్మె చేయటం నిర్హేతుకమని ప్రకటన పేర్కొన్నది.

మాస్కో, జూలై 23

భారత లోకసభ కార్యదర్శి శ్రీ ఎం. ఎన్. కౌల్ వారం నుంచి నేడు రేపు అక్కడికి వచ్చారని టాస్ ప్రకటించినది.

టిబెట్ సమస్యపై ఐక్యరాజ్య సమితి విచారణ

అంతర్జాతీయ న్యాయవేత్తల సంఘం సిఫార్సు

జెనీవా, జూలై 24

చైనీస్ కమ్యూనిస్టులు బౌద్ధమతాన్ని, టిబెటన్ జాతిని నాశనం చేయటానికి బుద్ధిపూర్వకంగా ప్రయత్నించటం ద్వారా నాగరిక ప్రవర్తనను ఉల్లంఘిస్తున్నారని అంతర్జాతీయ న్యాయవేత్తల సంఘం నేడు ఆరోపించినది.

వ్యక్తి గౌరవం ఇంత ఘోరంగా అణచివేయబడుతున్న మరొక సంఘటన వెనుక ఎన్నడూ జరగలేదని సంఘం పేర్కొన్నది.

ప్రస్తుతం జాతి నిర్మూలన ప్రయత్నంగా కనిపిస్తున్నది లేపు పూర్తిగా యదార్థం కావచ్చు, గనుక ఇట్టి ప్రమాదాన్ని నివారించటానికి ఐక్యరాజ్య సమితి పూర్తి విచారణ జరిపించాలని సంఘం సిఫార్సు చేసినది.

"టిబెట్ సమస్య: న్యాయ పరిపాలన" అనే విషయంపై న్యాయవేత్తల సంఘం నేడొక నివేదికను ప్రకటించినది. సంఘంలో 50 దేశాలకు చెందిన 80 వేల నుంది న్యాయవేత్తలకు సభ్యత్వం ఉన్నది. టిబెటన్ శాంతిశీలురు చెప్పిన సాక్ష్యాలను సంఘం తన నివేదికలో పేర్కొన్నది. టిబెట్‌లో మతాన్ని, జాతిని నిర్మూలించటానికి బలయత్నార్థంగా ప్రయత్నం జరిగినదని, లెక్కకు మించిన లామాలు, సన్యాసులు చిత్రవధ చేయబడ్డారని నివేదికలో సంఘం పేర్కొన్నది.

జెనీవా సమావేశానికి కాలపరిమితి తగదు

మాక్మిలన్ ప్రకటన

లండన్, జూలై 23

జెనీవాలో విదేశాంగ మంత్రుల సమావేశానికి కాలపరిమితిని విధించటం అవివేకమని బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ నేడు కామన్స్ సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా అన్నారు. సోవియట్ సహకారం ఫలితంగా సమావేశం విజయవంతంగా ముగియగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

కమ్యూనిస్టు ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఎంతమాత్రం పాటించటంలేదని శ్రీమతి సుచేతా కృపలానీ ప్రకటన

త్రివేంద్రం, జూలై 24

"కేరళలో కేంద్రం జోక్యం కల్పించుకోటానికి తగిన కారణాలు ఉన్నాయని" తమవ్యక్తిగత అభిప్రాయమైనట్టు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిని శ్రీమతి సుచేతా కృపలానీ అన్నారు.

నేడిక్కడ విమానాశ్రయంలో విలేఖరులతో ముచ్చటిస్తున్న సందర్భంలో శ్రీమతి కృపలానీ కమ్యూనిస్టులు రాజ్యాంగాన్ని ఎంతమాత్రం పాటించలేదని అన్నారు.

తిరిగి ఎన్నికలు జరపాలన్న ప్రతిపాదనకు కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం వ్రాసివేసినది. గనక కాంగ్రెస్ అధిష్ఠానవర్గం కేంద్రాన్ని జోక్యంకలుగజేసుకోవలసిందిగా సిఫార్సు చేస్తుందా అని ప్రశ్నించగా అధిష్ఠాన వర్గం ఎన్నికలు జరపాలని సిఫార్సు చేసినదని, అంతకు మాత్రమే లేదని ఆమె అన్నారు. ఈ రోజు ఉదయం మధురలో పి. టి. ఐ. విలేఖరులతో ముచ్చటిస్తూ, ఆమె తిరిగి ఎన్నికలు జరపటమే ఉత్తమ పరిష్కార మార్గమని అన్నారు.

కేరళలో తీవ్ర పరిస్థితిని గురించి అధిష్ఠాన వర్గానికి బాగా తెలుసునని ఆమె అన్నారు. ఈ పరిస్థితిని ఇంకా అట్టే కాలం కొనసాగనివ్వటం జరుగదని ఆమె అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇక్కడి పరిస్థితిని పరిశీలించటానికి మరు మంగళవారం, మాలుగైదు రోజులు ఇక్కడ పర్యటించి వెళ్లి అధ్యక్షురాలికి నివేదిక సమర్పిస్తుందని ఆమె అన్నారు.

రాయబారాలు సాగించాలని రాష్ట్ర ప్రభుత్వం చేసినసూచనను గురించి ప్రస్తావించగా రాయబారాలు జరపకూడదనే ప్రశ్నే లేదని, రాయబారాలు ఎప్పుడైనా కొనసాగించవచ్చునని ఆమె అన్నారు. కాని అందుకుతగిన వాతావరణం సృష్టించబడాలన్నారు.

మధురలో ఇంటర్వ్యూ

మధుర, జూలై 24

కేరళ ప్రభుత్వం రాజ్యాంగాన్ని

కేరళలో కేంద్ర జోక్యం త్వరలో సంభవం

మున్షీ ఆశాభావం

అహమదాబాద్, జూలై 24

తమ కేరళ పర్యటన అనుభవాలను ఇటీవలే రాష్ట్రపతికి తెలియచేసి వచ్చిన శ్రీ కె. ఎం. మున్షీ నేడిక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ కేరళలో జోక్యం కలుగజేసుకొనటానికి తగు చర్యలు గైకొనబడతాయని తెలిపారు.

కేరళలో విమోచనోద్యమాన్ని దేశం బలపరచని పక్షంలో అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులు ఉద్భవిస్తాయని శ్రీ మున్షీ అన్నారు. కేరళలో కమ్యూనిస్టులు పార్టీ పరిపాలనను స్థాపించారని, రాజ్యాంగాన్ని ఘోరంగా అతిక్రమించారని శ్రీ మున్షీ మరోసారి ఆరోపించారు. రాష్ట్రంలో 98 శాతం ప్రజలు కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారని ఆయన అన్నారు. ఏ పోలీసు శాఖలో శేత పోతర్ మల్ గుప్త, మరో నల్గురిని పోలీసు అధికారులు కేంద్రం కేరళ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోకుండా ఉండటం విచారకరమని ఆయన అన్నారు.

కేరళ కాంగ్రెస్ నాయకుల ప్రచార పర్యటన

త్రివేంద్రం, జూలై 24

కేరళ పరిస్థితి దేశ వ్యాప్తంగా ప్రచారం చేయటానికిగాను కె.పి.సి.సి. అధ్యక్షుడు, కార్యదర్శులు శ్రీ ఆర్. శంకర్, డాక్టర్ హెచ్. ఆస్టిన్ జూలై 28వ తేదీనాడు ఇక్కడినుంచి బయలుదేరి వెళుతున్నారు.

వారు ఆంధ్ర, ఢిల్లీ, పంజాబ్, తదితర రాష్ట్రాలలో పర్యటించి బహిరంగ సభలలో ప్రసంగించి ప్రజలకు కేరళ పరిస్థితిని వివరిస్తారు.

తిరిగి ఆగస్టు 6వ తేదీన త్రివేంద్రం వస్తారు.

పోలీసు అధికారిపై దౌర్జన్యం

పోతర్ మల్ గుప్త, మరి నలుగురి అరెస్టు: జామీన్‌పై విడుదల

("ఆంధ్రజనత" విలేఖరి)

హైదరాబాద్, జూలై 24

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ కార్పొరేటర్ శేత పోతర్ మల్ గుప్త, మరో నల్గురిని పోలీసు అధికారి గంగా రెడ్డి పై దాడి జరిపి, విధి నిర్వహణలోనున్న పి. సి. 147,853 నెత్తి మీద పోలీసులు అరెస్టు చేసి, తత్ఫలితంగా వారిని జామీన్‌పై విడుదల చేశారు.

పరిస్థితి అనే నేరారోపణ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ పోతర్ మల్ గుప్త మరియు ఇతరులపై ఒక కేసు విషయంలో సోదా చేయటానికి వెళ్ళగా గుప్త మరి నల్గురు కలసి ఆయనపై దాడి చేశారట, ఆ కేసుకు సంబంధించిన కొన్ని కాగితాలను బయటపెట్టడానికి కూడా గుప్త నిరాకరించాడట.

ఎ. ఎన్. ఎస్. విలేఖరి ఇంకా ఇలా వ్రాస్తున్నారు: ఈ సంఘటన పోలీసు వర్గాలలో తీవ్ర సంచలనం కల్గించినది. ఈ ఈ సమాచారం అందిన వెంటనే నేరారోపణ సబ్ ఇన్‌స్పెక్టర్ రమిషర్ శ్రీ హనుమంత నాయుడు, సుల్తాన్ బజార్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. సత్యనారాయణ నాయుడు, అప్జల్‌గంజ్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కృష్ణారెడ్డి పై సంఘటన జరిగిన స్థలానికి వచ్చుగైకొన్నారు. దర్యాప్తు సాగుతున్నాయి.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం

పి.సి.సి. ప్రకటన

హైదరాబాద్, జూలై 24

ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం ఆగస్టు ఒకటవ తేదీనాడు జరుగుతుందని పి.సి.సి. కార్యాలయం నేడు ప్రకటించినది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రణాళిక ఉపసంఘ సమావేశం జూలై 30వ తేదీనాడు జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ వారు ఆగస్టు 9వ తేదీన నాల్గవ యువజనోత్సవం జరుపుతారు.

సౌరాష్ట్ర ప్రాంతంలో భారీ వర్షాలు

రాజకోట, జూలై 24

సౌరాష్ట్రం అంతటా గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురిసాయి. చిన్న నదులన్నీ పొంగి పంట పొలాలన్నీ జలమయం చేసాయి.

జామనగర్ జిల్లాలో నిన్నటి దినం వర్షాల వల్ల రోడ్డు మార్గాలు చెలిపోగా సౌకర్యాలు విచ్ఛిన్నమైనాయి.

ఏలూరులో వందలాది ఇళ్లు ధ్వంసం

ఏలూరు, జూలై 24

ఏలూరు పట్టణంలో నిన్న తమ్మిలేరు నీరు ప్రవేశించిన ప్రాంతాలలో ఈ రోజు ఉదయం ఆంకాలం నుంచి 6 అడుగుల లోతు నీరు నిల్చి ఉన్నది. ఈరోజు తెల్లవారేసరికి కొన్ని వందల ఇళ్లు కూలిపోయినవి.

నగర మధ్యలో మంచి ఉన్న రెండు మైళ్ళ పొడవు రైల్వే లైన్ నీళ్ళతో పూర్తిగా మునిగి ఉన్నది.

వరద నీరు ప్రవహించి పోవటానికి మరో 24 గంటలైనా పడుతుందని భావించబడుతున్నది. విజయవాడ వాల్తేరుల మధ్య నేరుగా రైళ్ళు రాకపోకలు నిలిపివేయబడినవి, కలకత్తా వైపునుంచి నిన్న వచ్చిన రెండు ప్యాసింజర్ రైళ్ళు ఈరోజు ఉదయం విజయవాడకు పంపించబడినాయి.

నిడదవోలు – ఏలూరు మధ్యకూడా రైళ్ళు నడవటంలేదని జాజాపార్టులు తెలుపుతున్నవి. విజయవాడ- వాల్తేరుల మధ్య నేరుగా రైళ్ళ రాకపోకలు ప్రారంభం అయ్యేటప్పటికి మూడు రోజులు పడుతుందని భావిస్తున్నారు.

పై ప్రాంతాలలో అనేక చెరువులకు గండ్లు పడినాయని ఇక్కడికి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. ఏలూరు కాలువకు కూడా అనేకచోట్ల గండ్లు పడినాయని తెలుస్తున్నది.

భీమవరం పట్టణంలో అధిక భాగం జలమయమైనది. హోలిస్ స్టేషన్, రిజిస్ట్రార్ ఆఫీసు సిటీలో మునిగిఉన్నాయి.

కర్నూలులో గోడ కూలి ఐదుగురి దుర్మరణం

కర్నూలు, జూలై 24

కర్నూలులో తూర్పు భాగంలోఉన్న ఒక ఇంటిగోడ నేటి ఉదయం కూలడం వల్ల దాని కిందపడి 5 గురు వ్యక్తులు మరణించారు. గత నాల్గు రోజులనుంచి ధారాపాతంగా వర్షాలు కురుస్తుండడం వలన గోడ దాని పడిపోయింది.

పైన మరణించిన వారంతా ఒక ముస్లిం కూలి కుటుంబమని, గృహయజమాని మాత్రం చిత్రంగా తప్పుకుని బయట పడ్డాడని తెలుస్తున్నది.

స్వాతంత్ర్యదినోత్సవ దీపాలంకరణలు

ఉత్తమ భవనానికి బహుమాన మివ్వటానికి నిర్ణయం

హైదరాబాద్, జూలై 24

స్వాతంత్ర్య దినోత్సవంనాడు హైదరాబాద్, సికిందరాబాద్ కార్పొరేషన్ల పరిధులలో అన్నిటికంటె అందంగా దీపాలంకరణ చేయబడిన త్రైవేట్ భవనం యజమానికి 150 రూపాయల బహుమానం ఇవ్వటానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినది.

జంటనగరాలలో ఆరోజున ఉత్తమ దీపాలంకరణ చేయబడిన భవనాన్ని నిర్ణయించటానికి రాష్ట్ర ప్రభుత్వ, కార్పొరేషన్ల మేయర్లు, విద్యుచ్ఛక్తి శాఖ చీఫ్ ఇంజనీరు, జడ్జీలుగానియమించబడినారు.

నగరంలో అతి వృష్టి

రెండు ఇళ్లు ధ్వంసం

హైదరాబాద్, జూలై 24

నగరంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షం తూర్పుగా నేడు రెండు ఇళ్లు కూలిపోయాయి అయితే ప్రాణ నష్టం ఏమీ సంభవించ లేదు.

ఈసారి వర్షాలు 15 రోజులుఆలస్యంగా ప్రారంభమైనప్పటికి ఇంతవరకు 18.88 అంగుళాల వర్షం అంటే సాధారణ కంటె 4.48 అంగుళాలు అధిక వర్షం పడింది.

రాధాకృష్ణకు గోయెత్ మెడల్ బహూకరణ

ఫ్రాంక్‌ఫర్ట్, జర్మనీ, జూలై 24

భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, మరి నలుగురికి నేడు ఫ్రాంక్‌ఫర్ట్ నగరం గోయెత్ మెడల్ బహూకరించినది.

గోయెత్ కమిటీ 100వ జన్మదినోత్సవం జరిగిన 1932లో ఈ మెడల్ ప్రారంభించబడినది. సాంస్కృతిక రంగంలో గణనీయమైన సేవచేసిన వారికి ఈ మెడల్ బహూకరించబడుతుంది.

సహకారోద్యమంపై చర్చాగోష్ఠి

న్యూఢిల్లీ, జూలై 24

భారత సహకార సంఘం అధ్వర్యాన వచ్చే ఆగస్టు నెల 21, 22, 23 తేదీలలో సహకారోద్యమంపై ఢిల్లీలో చర్చాగోష్ఠి జరుగుతుంది.

విజయవాడ పురపాలక సంఘం రద్దుకు నోటీసు

విజయవాడ, జూలై 24

పరిపాలనలో లోపాలు కారణంగా రెండు సంవత్సరాల పాటు ఎందుకు రద్దు చేయకూడదో తెలియ జేయ వలసిందిగా విజయవాడ పురపాలక సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం నోటీసు జారీ చేసింది.

పై ఉత్తర్వు పురపాలక సంఘాధ్యక్షునకు నిన్నటి రోజున తెలిసింది. 30 రోజుల లోపుగా జవాబు గాని లేక అభ్యంతరాలను గాని ప్రభుత్వానికి సమర్పించుకోవలసి ఉన్నదని ఉత్తర్వులో పేర్కొనబడింది.

విజయవాడ పురపాలక సంఘం 1959-60 బడ్జెట్టును సకాలంలో ఆమోదించలేకపోయినదని ఈ సందర్భంలో పేర్కొనబడుతున్నది.

ప్రభుత్వ ఉత్తర్వును చర్చించడానికి జూలై 30వ తేదీన పురపాలక సంఘ సమావేశం ఒకటిఏర్పాటు చేయబడింది.

చంద్రభాగ నది వరద తగ్గు ముఖం

షోలాపూర్, జూలై 24

గత రెండు రోజులుగా పండర్పూర్ వద్ద ఉధృతంగా పెరిగిన భీమ (చంద్రభాగ) నది వరదలు నిన్న సాయంత్రం తగ్గుముఖం పట్టినట్టు ఇక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

వికారినామ సంవత్సరం
శనివారం, జూలై 25, 1959
ఆషాఢ బ॥ పంచమి
పంచమి ఉ॥ 5-50
ఉత్తరాషాఢ 10-49
వర్జ్యం ఉ॥ 7-42 మొ॥ 9-28 కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబరు: 4950

శనివారం, జూలై 25, 1959

వరదల బెడద

ప్రతి సంవత్సరం : లెనే ఈ సంవత్సరం కూడా ఉత్తర హిందూ దేశంలో వరదల మూలంగా అపారనష్టం సంభవించింది. ముఖ్యంగా అస్సాం రాష్ట్రానికి అంతకంటే ఎక్కువగా కాశ్మీర్‌కు ఈసారి వరద దెబ్బ చాలా తీవ్రంగా తగిలినది. జమ్మూ, కాశ్మీర్ ప్రాంతాలలో సంభవించిన వరద బీభత్సానికి సంబంధించి కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ వెల్లడించిన వివరాలు కడు హృదయ విదారకంగా ఉన్నవి. పై రెండు ప్రాంతాలలోను ఇంత వరకు వరదల మూలంగా 189మంది మరణించారు. 8 వేల ఇళ్ళు కూలిపోయినవి. 10 వేల పశువులు ప్రవాహంలో కొట్టుకుపోయినవి. రాకపోకల సౌకర్యాల విషయంలో అసలే వెనుకబడిఉన్న ఈ రాష్ట్రంలో వరదల మూలంగా అనేక వంతెనలు, రోడ్లు చెడిపోవటం జరిగినది. కోటి రూపాయలు ఖరీదు చేసే కలప కొట్టుకుపోయింది. ప్రాజెక్టులు కూడా దెబ్బతిన్నవి. పంటలో మూడు వంతులు గంగార్పణమైనది. మొత్తం మీద నష్టం 10 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేసారు. అదృష్టవశాత్తు, కాశ్మీర్‌లో సైన్యం ఉండటం వలన, వారు సమయానికి ఆదుకొని, రోడ్లను మరమ్మతు చెయ్యటంలోను, విరిగిపోయిన వంతెనలను మళ్ళీ నిర్మించటంలోను ఎంతో సహాయపడ్డారు. అయితే, ప్రజలకు సరసమైన ధరలకు బియ్యం సరఫరా చెయ్యటం, అంటు వ్యాధులు వ్యాపించకుండా వైద్య సహాయం అందజేయటం వెంటనే జరగాలి. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో కాశ్మీర్ ప్రభుత్వానికి కావలసిన సహాయాన్ని వెంటనే అందజేయవలసి ఉన్నది. ప్రాజెక్టులు మున్నగు వాటి పునర్నిర్మాణానికి కూడా కేంద్ర ప్రభుత్వం భారీ ఎత్తున ఆర్థిక సహాయం చెయ్యటం అవసరం.

అయితే, వరదలవల్ల వచ్చిన నష్టాన్ని తట్టుకొనటంలో ప్రజలకు సహాయ పడటం కంటె వరదలను నిరోధించటం ముఖ్యం. వరదలను పూర్తిగా నివారించటం అసాధ్యమే కావచ్చు. కాని వరదలను నిరోధించటం, వాటి బీభత్సాన్ని తగ్గించటం అసాధ్యం కాదు. సిజానికి, వరద నిరోధక పథకాలకై ద్వితీయ ప్రణాళికలో 60 కోట్ల రూపాయలు కేటాయించారు. కాని ఈ పథకాల నిర్వహణ సంతృప్తికరంగా లేదు. మొదటి మూడు సంవత్సరాలలో కేటాయించిన మొత్తంలో సగమైనా ఖర్చు కాలేదు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు వరద నిరోధక కార్యక్రమానికి తగు ప్రాధాన్యత ఇవ్వక పోవటం, వరద నిరోధక పథకాల నిర్వహణ పట్ల శ్రద్ధ వహించక పోవటం విచారకరం. ఏటేటా అపారమైన ఆస్తి నష్టానికే గాక, ప్రాణ నష్టానికి కూడా దారి తీస్తున్న వరదలను నిరోధించటం అన్నది కొత్త ప్రాజెక్టులను నిర్మించటం కంటె కూడా ఎంతో ముఖ్యమైన విషయం. నష్టం లేక పోవటం లాభమే కదా? ఒక మూల నష్టం సంభవిస్తున్నప్పుడు, మరొక వైపున లాభం వచ్చినా సంతోషం ఉండదు. ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించటం అవసరం.

ఎన్నికలకు కమ్యూనిస్టులు వెనుకంజ వేయరు

శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 24

అత్యవసర సమయం వస్తే కమ్యూనిస్టుపార్టీ దేశంలో ఏ ప్రాంతంలోనైనా సరే ఎన్నికలలో పోటీ చేయడానికి సిద్ధమే అని నిన్నటి రోజున లోక్‌సభ కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ అన్నారు.

పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ గోపాలన్ ఇంకా ఈ విధంగా అన్నారు:

"కేరళ ప్రభుత్వం రాజ్యాంగం అడుగు జాడలలోనే నడుస్తున్నది. కనుక ప్రస్తుతం కేరళలో ఒక చోట మాత్రమే మధ్యశాల ఎన్నికలు జరపవలసిన అగత్యం ఎంత మాత్రం కనిపించదు."

'న్యూ కేరళ' పత్రిక కార్యాలయంపై దాడి

త్రివేంద్రం, జూలై 24

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్ సంపాదకత్వాన వెలువడే "న్యూ కేరళ"అనే ఇంగ్లీషు వారపత్రిక కార్యాలయంపైన దాదాపు 100 మంది జనం రాళ్ళు రువ్వి కార్యాలయంలోని వస్తుసామగ్రి ధ్వంసం చేశారని నిన్న సాయంత్రం పై పత్రిక మేనేజర్ వ్రకటించారు.

దాడి జరిపిన వారిలో చాలామందికి కాంగ్రెస్, పి. ఎస్. పి. పార్టీలలో సంబంధాలు ఉన్నట్లుగా పై ప్రకటనలో ఆరోపించారు.

ఈ సంఘటన గురించి ప్రధానికి, కేంద్ర హోం మంత్రికి, శ్రీ ఎ. కె. గోపాలన్‌కి టెలిగ్రాంల ద్వారా మేనేజర్ తెలియ జేశారు.

అమెరికా ఉపాధ్యక్షుడు మాస్కో ఆగమనం

మాస్కో, జూలై 23

అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సన్ 10 రోజుల అనధికార పర్యటనపై నేడిక్కడికి వచ్చారు.

శ్రీ నిక్సన్ వెంట అమెరికా అధ్యక్షుని సోదరుడు డాక్టర్ మిల్టన్ ఐసెన్‌హోవర్, అణు బలాతత్గామి నిర్మాత వైస్ అడ్మిరల్ హ్యూమన్ రిక్‌వర్, అమెరికా ప్రచార సంస్థ అధిపతి జార్జి అల్లెన్ ఉన్నారు.

నిక్సన్ రష్యా ప్రధాని క్రుశ్చేవ్‌తో మూడు సమావేశాలు జరపనున్నారు.

రేపు ఆయన మాస్కోలో అమెరికన్ జాతీయ ప్రదర్శనను ప్రారంభిస్తారు.

అమెరికా పై ఖరిపై క్రుశ్చేవ్ విమర్శ

అమెరికా ప్రభుత్వం, మాస్కోలో ఒక ప్రదర్శనను ఏర్పాటు చేయటం, తమ ఉపాధ్యక్షుడు నిక్సన్‌ను మాస్కో పర్యటనకు పంపటం, అదే సమయంలో "బానిస ప్రజలవారం" అనే పేరుతో ఏదో వారాన్ని ఏర్పరచటంలో అర్థం లేదని రష్యా ప్రధాని నికిటా క్రుశ్చేవ్ నేడు అన్నారు.

"కమ్యూనిస్టు దేశాల ప్రజల విముక్తికి ప్రార్థనలు జరపటం" అని అమెరికా వారు అధికారికంగా ఏర్పాటు చేసిన ఉద్యమాన్ని గురించి ప్రస్తావిస్తూ క్రుశ్చేవ్ పై విధంగా అన్నారు.

తమ ఉపాధ్యక్షుని పర్యటనకు పంపి అదే సమయంలో అమెరికా పరిపాలకులు రష్యాకు వ్యతిరేకంగా ఈ కొత్త ఉద్యమాన్ని ప్రారంభించారని క్రుశ్చేవ్ అన్నారు. పెట్టుబడిదారులు సర్వస్వతంత్రులైన కమ్యూనిస్టు ప్రజల విముక్తి గురించి శాకవలసిన దేశాలలోని ప్రజల విముక్తి గురించి మాట్లాడటం సుంకదని ఆయన అన్నారు.

కేరళలో కల్లోలం-1

రచన: ప్రొఫెసర్ శ్రీ ఆర్. ఎస్. యాదవ్, ఎడిటర్, "ఇండియన్ రేవనలిస్ట్"

అనువాదం: శ్రీ ఎం.ఎల్. నరసింహారావు

[ప్రొఫెసర్ ఆర్. ఎస్. యాదవ్ కులుగా ఉన్నారు. ఇండియన్ రేవనలిస్టు పత్రిక సంపాదకుడు మీరట్ కాలేజీలో సోషియాలజీ ప్రొఫెసరు ఇతను యీ మధ్య ఎమిమిరీ ఉన్నది. రోజుల పాటు కేరళలో పర్యటించి అనేక మంది ప్రముఖులను, సామాన్య ప్రజలను కలుసుకొని వారితో ముచ్చటించి అనేక వివరాలు సేకరించాడు ముఖ్య మంత్రి నంబూద్రిపాద్‌తోను, సోషలిస్టు నాయకుడు పట్టాభిరామిరెడ్డితోను సంప్రతించాడు. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ, ఆర్.ఎస్.పి.,పి.ఎస్.పి, ముస్లింలీగ్ నాయకులను కలుసుకొని వారితో చర్చించాడు. కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వానికి అనుకూలంగాను ప్రతికూలంగాను ప్రచురించబడిన,కరపత్రాలను,పుస్తకాలనుచదివాడుఅతను" కేరళకమ్యూనిస్టుప్రభుత్వం అనే శీర్షిక క్రింద ప్రాసిన వ్యాసంలోని అంశాలను యీ దిగువ పొందుపరుస్తున్నాము ఇది మొదటి భాగం-సం॥]

కేరళ ఆర్థిక స్థితికి సంబంధించిన అంశాలు గమనించదగినవి. కేరళ విస్తీర్ణ 15,000 చదరపు మైళ్ళు.జనాభా 1,50,00,000.చదరపు మైలుకు జనాభా 1000 నివాసయోగ్యంకాని ప్రాంతం 5,500 చదరపు మైళ్ళు. 15 సంవత్సరాల ప్రాంతపు వయస్సు గల వారిలో నూటికి 40 మందికి ఉద్యోగాలు లేవు 15 సంవత్సరాల వయసుకు పైబడిన వారిలో నూటికి 80 మందికి చాలినన్ని ఉద్యోగాలు మాత్రమే ఉన్నవి. నిరక్షరత్వంవల్ల వివాహితులు కాని వారు వయోజనులలో నూటికి 60 మంది ఉన్నారు. ఇక ఆహార స్వయం పోషకత్వం, సంవత్సరములో ఆరు నెలలకు మాత్రమే సరిపోయే ఆహారం లభిస్తుంది. మనిషి సగటు ఆదాయం 18 రూపాయలు. వ్యవసాయ రంగమే ముఖ్య జీవనాధారం. నూటికి 75 మంది వ్యవసాయంమీదనే జీవిస్తారు.

విద్య

కేరళలో చదువుకొన్నవారి సంఖ్య చాలా విస్తారం. అందువల్ల ప్రజలకు తమ హక్కులను గురించిన వివేకం ఎక్కువగా ఉన్నది. క్రింది, మధ్య తరగతికి చెందిన విద్యావంతులలో ఒక రకపు తిరుగుబాటు మనస్తత్వం ఉన్నది. ఇండియాలోని ఇతర ప్రాంతాల ప్రజల మాదిరిగా నే కేరళ ప్రజలకు కూడా విమర్శనాత్మక దృష్టి ఉన్నదే కాని, నిర్మాణాత్మకమైన దృష్టి లేదు.

కేరళ ప్రజలు ముఖ్యంగా మూడు తెగలకు చెంది ఉన్నారు. హిందువులు, క్రిస్టియన్లు ముస్లింలు, హిందువులలో సవర్ణులు, అవర్ణులు అని రెండు తెగలు. సవర్ణులలో అనేక తెగలు,ఉపతెగలు ఉన్నవి. ఒక కులానికి ఇంకో కులానికి సరిపడదు. సవర్ణులు అనాదినుంచి ప్రభుత్వ పరిపాలనలో ఉన్నవారు వారు సొంతదార్లు అవర్ణులు ఎక్కువగా శ్రామిక తరగతికి చెందినవారు. వారిలో కొద్ది మంది రైతులు కూడా ఉన్నారు. క్రిస్టియన్లు, ముస్లింలు వ్యాపార రంగంలోను,పారిశ్రామిక రంగంలోను, వ్యవసాయ రంగంలోను ఉన్నారు క్రిస్టియన్లు ముఖ్యమైన ఉద్యోగాలలోను, వ్యాపార రంగంలోను,పరిశ్రమలలోను, విద్యాశాఖలలోను ఉన్నారు. వీరు అనేక సంవత్సరాలనుంచీ యీ అన్ని రంగాలలోను పాతుకొని పోయి ఉన్నారు. హిందువులలో అధిక భాగం క్రిస్టియన్ వ్యతిరేకులు ముస్లింలు మలబారు ప్రాంతంలో అధిక సంఖ్యాకులు గా ఉన్న ప్రాంతంలో ముస్లిమేతరుడు కాని, లీగ్ వ్యతిరేకి గా ని ఎన్నిక కావడం అసంభవం.మలబారుతాలూకాలో ఉన్నది

కేరళలోని అవర్ణ హిందువులలో కొందరు సంఘేశమయిన సమానత్వానికి ఇస్లాం సంఘేశమయిన సౌభ్రాతృత్వానికి, క్రిస్టియన్ భావమయిన సుఖజీవనానికి, గౌరవ సాంఘిక హోదాకు ఆకర్షించబడటం గమనించ తగినఅంశం. అందువల్ల అనేక మంది అవర్ణ హిందువులు కేరళలోని మూడు మతాలకు, కమ్యూనిజం, ఇస్లాం, క్రిస్టియానిటీ వీటిలో ఏదో ఒకదానికి ఆకర్షించబడుతున్నారు. వీరిలో కమ్యూనిస్టులు లాభం పొందుతున్నారు. కమ్యూనిజం మతరాహిత్య మతం. రష్యా, చైనాలు సాధించిన విజయాలను గురించి మోతగా ప్రచారం జరుగుతుంటుంది. పూర్వపు ముస్లింలీగ్‌పట్ల హిందువులకు వైముఖ్యం ఉన్నది. అనేక చారిత్రక కారణాలవల్ల హిందువులలో క్రిస్టియన్లపట్ల వ్యతిరేకత ఉన్నది. ఈ కారణాలవల్ల కమ్యూనిస్టులకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నవి. వీటిని ఎలా ఉపయోగించుకోవాలో వారికి బాగా తెలుసు.

కమ్యూనిస్టు పార్టీ

హిందువులలోని అవర్ణులు యీ పార్టికి మూలస్తంభాలు. పార్టి నాయకత్వం పూర్వదళిత వర్గానికి హిందూ యువకులకు చెంది ఉన్నది. వీరంతా బాగా చదువుకొన్నవారు. విశ్రాంతి ఉన్నది. నిరుద్యోగులు. ముఖ్య మంత్రి తెగకు సంబంధించిన నంబూద్రీలు ధనవంతులైన భూస్వాములు. వీరు బ్రాహ్మణ కులానికి చెందిన మతగురువులు.వీరంతా పార్టికి అండగా ఉన్నారు. అందువల్ల కేరళ కమ్యూనిస్టు పార్టిని నంబూద్రీల పార్టీ అని, నవర్ణహిందువుల పార్టీ అని పిలుస్తుంటారు.

కాంగ్రెస్

ఈ పార్టీలో క్యాథలిక్ మతస్థులు ఎక్కువగా ఉన్నారు. వీరంతా కమ్యూనిస్టు వ్యతిరేకులు. కొందరు క్యాథలిక్కులు మరికరుడు గట్టిన కమ్యూనిస్టు వ్యతిరేకులు వీరు దాదాపు 1,50,00,000 మంది క్రిస్టియన్ మతగురువులు ఎన్నికలలో కాంగ్రెస్‌కు బహిరంగంగా ప్రచారంచేసి పెడుతుంటారు. దీని ఫలితంగా కేరళలో కాంగ్రెస్ క్యాథలిక్కుల పార్టీ అని పేరు పొందింది. హిందువులలో అధిక భాగం అనేక కారణాలవల్ల క్రిస్టియన్ వ్యతిరేకత కలిగి ఉండటంచేత వీరంతా కాంగ్రెస్‌కు వ్యతిరేకులైనారు. అంతేకాకుండా కమ్యూనిస్టుప్రభుత్వం కొంత వరకు అనుసరిస్తున్న కమ్యూనిస్టు వ్యతిరేక వైఖరివల్ల (ఎడ్యుకేషన్ బిల్లు కారణంగా కమ్యూనిస్టులు మంత్రి ఉపాధ్యాయకు) హిందువులు, జనసంఘం వారు యీ ప్రభుత్వం తమదే నని భావించడం జరుగుతున్నది. ఇతర పార్టీలలోని హిందువులు కూడా యీ ప్రభుత్వానికి సుముఖంగానే ఉన్నారు.

ప్రజాసోషలిస్టు పార్టీ

ఈ పార్టీని సవర్ణ హిందువులు ఎక్కువగా ఆదరిస్తున్నారు. సెయర్లు, మీనన్లు, పిళ్ళేలు మొదలైన వారంతా ఈ కులాలకు చెందిన వారే. వీరు కాలిగి ఉన్నారు. వీరంతా యీ పార్టిని బలపరుస్తున్నారు. అందువల్ల దీనికి నాయర్ పార్టీ అని పేరు. ఈ నాయర్లకు ఒక సంప్రదాయము చిరకాలం నుంచి వున్నది. ప్రభువులను కొలవడం వారి ఆచారం, అందువల్ల వీరంతా ఇప్పుడు కమ్యూనిస్టు ప్రభుత్వానికి సుముఖులౌతున్నారు. ఇది యిలాగుండగా ఆ అవర్ణ వాందువులు, తమ ఆర్థిక స్థితి కమ్యూనిస్టు ప్రభుత్వం వల్ల మెరుగు కాకపోవడంచేత ఆ ప్రభుత్వం పట్ల అసంతృప్తి చెందారు ధనవంతులైన నంబూద్రివాదులు, తదితర ధనిక రైతులు ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేటట్లు వారిని వినియోగించి విస్తృతమైన రాజకీయ వ్యాపారాలు జరగకుండా చేస్తున్నారు.

ముస్లింలీగ్

కేరళ ముస్లిం జనాభా ఎక్కువగా కొన్ని ముస్లింలీగ్‌ను అనుసరిస్తున్నారు. వారు తరచుగా క్యాథలిక్కులతో మాదిరిగానే కరడు గట్టిన కమ్యూనిస్టు వ్యతిరేకులు. కేరళలో కమ్యూనిస్టు వ్యతిరేకత గలిగి ఉన్నారు. ఎక్కువ మంది క్రిస్టియన్ మతగురువులు ఎన్నికలలో కాంగ్రెస్‌కు బహిరంగంగా ప్రచారంచేసి పెడుతుంటారు. దీని ఫలితంగా కేరళలో కాంగ్రెస్ క్యాథలిక్కుల పార్టీ అని పేరు పొందింది. హిందువులలో అధిక భాగం అనేక కారణాలవల్ల క్రిస్టియన్ వ్యతిరేకత కలిగి ఉండటంచేత వీరంతా కాంగ్రెస్‌కు వ్యతిరేకులైనారు. అంతేకాకుండా కమ్యూనిస్టుప్రభుత్వం కొంత వరకు అనుసరిస్తున్న కమ్యూనిస్టు వ్యతిరేక వైఖరివల్ల (ఎడ్యుకేషన్ బిల్లు కారణంగా కమ్యూనిస్టులు మంత్రి ఉపాధ్యాయకు) హిందువులు, జనసంఘం వారు యీ ప్రభుత్వం తమదే నని భావించడం జరుగుతున్నది. ఇతర పార్టీలలోని హిందువులు కూడా యీ ప్రభుత్వానికి సుముఖంగానే ఉన్నారు.

మతం పేరు చెప్పి....

కమ్యూనిస్టు ముఖ్యమంత్రి అయిన శ్రీ నంబూద్రిపాద్ కేరళలో పేరెన్నికగన్న ప్రముఖ వ్యక్తి నిరాడంబరుడు. ఉత్తముడని ఆయనకు పేరున్నది. తెలివైనవాడు, నీతివంతుడు ప్రతిభావంతుడు. పార్టిలో ధోరణిలో చెప్పతలచుకున్న దేదో సరాసరిగా మాటుగా ప్రజల కర్థమయేట్లు చెప్పగలడు. అందువల్ల ఆయనకు సామాన్య ప్రజానీకంలో ఆదరణ ఉన్నది. ఇండియాలో నెహ్రూకు ప్రజాదరణ, గౌరవము ఉన్నట్లే, నంబూద్రిపాద్‌కు కేరళలో పలుకుబడి ఉన్నది కమ్యూనిస్టు పార్టీ పెద్దదేనని, నంబూద్రిపాద్ మంచివాడని కమ్యూనిస్టు వ్యతిరేకులు కూడా భావిస్తుంటారు. కమ్యూనిస్టులు ప్రజలలోని మత మౌఢ్యాన్ని తమ పార్టీకోసం చక్కగా వినియోగించుకొంటున్నారు. నంబూద్రిపాద్ కేరళలో అవతరించిన రెండవ శంకరాచార్యులని, ఆయన కేరళనే కాకుండా భారతదేశాన్నే ఉద్ధరించడానికి జన్మించాడని ప్రచారం చేస్తుంటారు. మొదటి శంకరుడైన "జగద్గురు భగవాన్ శంకరాచార్యుడు" కూడా కేరళలోనే జన్మించాడు. [శ్ర. యమ్. యస్. అనే మాటలోని చివర "యస్" శంకరకు గుర్తు. అందువల్ల కమ్యూనిస్టులు ప్రస్తుతం అతనిని "శంకర నంబూద్రిపాద్" అని, కొన్నిసార్లు "శంకర" అని పిలుస్తుంటారు.]

సమాజాభివృద్ధి గురించి బోధన

వి.టి. కృష్ణమాచారి సూచన

మైసూర్, జూలై 23

వివిధ విద్యా విషయాలలో సమాజాభివృద్ధి, సహకారోద్యమాల బోధన జరగాలనీ, తద్వారా యువతీ యువకులలో ఉద్యమాలపట్ల ఆసక్తిని పెంపొందించాలనీ ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారి నేడు ఇక్కడ సూచించారు.

సమాజాభివృద్ధి అష్టమ వార్షికోత్సవాలను ప్రారంభించిన సందర్భంలో ఆయన పై సూచన చేసారు.

సహకార, సమాజాభివృద్ధి ఉద్యమాలజ్యాలు ఒక్కటేనని ఆయన అన్నారు మైసూర్ శాస్త్రి గవర్నరు శ్రీ జయచామరాజ వడయార్ కమిషనర్లకు ఆహ్వానం చెప్పారు.

కేంద్ర సమాజాభివృద్ధి మంత్రి శ్రీ ఎస్. కే. డే కూడా సభలో ప్రసంగించారు. ఇంతవరకు ఎన్నడూ లేనంతగా అభివృద్ధి కార్యక్రమాలలో సమైక్యత కనిపిస్తున్నదని శ్రీ డే తన ప్రసంగంలో అన్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో సమాజ, విజ్ఞాన అభివృద్ధి కార్యక్రమాలలోసహకారోద్యమం పాత్రను వివరిస్తూ జాతీయ అభివృద్ధి సంఘం 12వ సమావేశం ముగిసిన వెంటనే జరుగుతున్న యీ అసమాన్యమైన మహా సభకు ప్రత్యేక ప్రాధాన్యం కలదని చెబుతూ శ్రీ కృష్ణమాచారి భారత దేశ ఆర్థికాభ్యుదయ సాధనకు యీ ఉభయ ఉద్యమాలు ఏవిధంగా దోహదం చేయగలవో సోదాహరణంగా నిరూపించడానికి ప్రయత్నించారు. ఆర్థికాభ్యుదయ సాధన నగర, గ్రామీణ జీవితాలను రెండిటిని కలుపుతూ జాతీయ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసే సమగ్ర క్రమంగా ఉండాలని అన్నారు ఇందుకోసం గ్రామ స్థాయిలో విశాలమైన ప్రాతిపదికపై అభ్యుదయ ప్రణాళికలు రచించబడాలని చెప్పి గ్రామీణ ప్రజల సహాయ సహకారాలను పూర్తిగా పొందాలని గ్రామ స్థాయిలో తలపెట్టిన కార్యక్రమములూ జయప్రదం కావాలంటే ఇవి రెండూ ముఖ్యమైనవి అని కూడా ఆయన అన్నారు.

సహకారము మానవత్వపు విలువలను వ్యక్తిగా, సమిష్టిగా పెంపొందింపచేసి ఉత్తమ వ్యక్తిత్వాన్ని, ఉత్తమ సమాజాన్ని రూపొందించగలదని, సమాజాభివృద్ధి ఉద్యమం లక్ష్యం కూడా ఇదేనని శ్రీ కృష్ణమాచారి అన్నారు. గ్రామీణ ప్రజల ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక అభ్యుదయ సాధనకు 6,30 లక్షల కుటుంబాల వారు తలపెట్టిన కార్యక్రమానికి తగు దోహదాన్ని చేకూర్చడమే సమాజ విజ్ఞాన కార్యక్రమ అభివృద్ధి ఉద్యమం లక్ష్యమని, దీనికి పునాదులు గ్రామాలలోనే వేయడాని, గ్రామీణ కుటుంబాలన్నీ ఒక పంచాయతీగా, ఒక సహకార సంస్థగా సంఘటితమై ఈ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించే బాధ్యతను స్వీకరించాలని, ఈ విధంగా స్వయం పాలిత మైన గ్రామీణ సంస్థలను ఉన్నత స్థాయిలో ఒక సమాఖ్యగా ఏర్పడాలని, అప్పుడే స్థానిక వర్గాలవారి మధ్య జాతీయ ఐక్యతకు ప్రాతిపదిక కాగల సాంఘిక, నైతిక అనుబంధం ఏర్పడగలదని కూడా కృష్ణమాచారి అన్నారు.

ఐరోపాలో గ్రామీణ సహకార ఉద్యమాభివృద్ధి గురించి ప్రస్తావించి గ్రామీణులకు సన్నిహితులయిన సహకారులు వారే విశ్వాసాన్ని చూరగొనవారే అవసరాలను గడువుతూ వారిలో పాదుపరి తనాన్ని ప్రోత్సహించగలరని గ్రామీణ, నగర జీవిత విధానాలను సమన్వయ పరచగలరని కూడా అన్నారు. భారత దేశంలో సహకారోద్యమం పెక్కుమంది ఉత్తములైన కార్యకర్తలతో ప్రజోద్యమంగా వర్ధిల్లి ప్రజలకు ప్రజల సత్యశీలంలో నమ్మకం ఏర్పడిందని చెప్పి గ్రామీణ ప్రజల సహాయ సహకారాలను పూర్తిగా పొందాలని గ్రామ స్థాయిలో తలపెట్టిన కార్యక్రమములూ జయప్రదం కావాలంటే ఇవి రెండూ ముఖ్యమైనవి అని కూడా ఆయన అన్నారు.

సహకారము మానవత్వపు విలువలను వ్యక్తిగా, సమిష్టిగా పెంపొందింపచేసి ఉత్తమ వ్యక్తిత్వాన్ని, ఉత్తమ సమాజాన్ని రూపొందించగలదని, సమాజాభివృద్ధి ఉద్యమం లక్ష్యం కూడా ఇదేనని శ్రీ కృష్ణమాచారి అన్నారు. గ్రామీణ ప్రజల ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక అభ్యుదయ సాధనకు 6,30 లక్షల కుటుంబాల వారు తలపెట్టిన కార్యక్రమానికి తగు దోహదాన్ని చేకూర్చడమే సమాజ విజ్ఞాన కార్యక్రమ అభివృద్ధి ఉద్యమం లక్ష్యమని, దీనికి పునాదులు గ్రామాలలోనే వేయడాని, గ్రామీణ కుటుంబాలన్నీ ఒక పంచాయతీగా, ఒక సహకార సంస్థగా సంఘటితమై ఈ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించే బాధ్యతను స్వీకరించాలని, ఈ విధంగా స్వయం పాలిత మైన గ్రామీణ సంస్థలను ఉన్నత స్థాయిలో ఒక సమాఖ్యగా ఏర్పడాలని, అప్పుడే స్థానిక వర్గాలవారి మధ్య జాతీయ ఐక్యతకు ప్రాతిపదిక కాగల సాంఘిక, నైతిక అనుబంధం ఏర్పడగలదని కూడా కృష్ణమాచారి అన్నారు.

ఇరోపాలో గ్రామీణ సహకార ఉద్యమాభివృద్ధి గురించి ప్రస్తావించి గ్రామీణులకు సన్నిహితులయిన సహకారులు వారే విశ్వాసాన్ని చూరగొనవారే అవసరాలను గడువుతూ వారిలో పొదుపరి తనాన్ని ప్రోత్సహించగలరని గ్రామీణ, నగర జీవిత విధానాలను సమన్వయ పరచగలరని కూడా అన్నారు. భారత దేశంలో సహకారోద్యమం పెక్కుమంది ఉత్తములైన కార్యకర్తలతో ప్రజోద్యమంగా వర్ధిల్లి ప్రజలకు ప్రజల సత్యశీలంలో నమ్మకం ఏర్పడిందని చెప్పి గ్రామీణ ప్రజల సహాయ సహకారాలను పూర్తిగా పొందాలని గ్రామ స్థాయిలో తలపెట్టిన కార్యక్రమములూ జయప్రదం కావాలంటే ఇవి రెండూ ముఖ్యమైనవి అని కూడా ఆయన అన్నారు.

సహకారము మానవత్వపు విలువలను వ్యక్తిగా, సమిష్టిగా పెంపొందింపచేసి ఉత్తమ వ్యక్తిత్వాన్ని, ఉత్తమ సమాజాన్ని రూపొందించగలదని, సమాజాభివృద్ధి ఉద్యమం లక్ష్యం కూడా ఇదేనని శ్రీ కృష్ణమాచారి అన్నారు. గ్రామీణ ప్రజల ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక అభ్యుదయ సాధనకు 6,30 లక్షల కుటుంబాల వారు తలపెట్టిన కార్యక్రమానికి తగు దోహదాన్ని చేకూర్చడమే సమాజ విజ్ఞాన కార్యక్రమ అభివృద్ధి ఉద్యమం లక్ష్యమని, దీనికి పునాదులు గ్రామాలలోనే వేయడాని, గ్రామీణ కుటుంబాలన్నీ ఒక పంచాయతీగా, ఒక సహకార సంస్థగా సంఘటితమై ఈ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించే బాధ్యతను స్వీకరించాలని, ఈ విధంగా స్వయం పాలిత మైన గ్రామీణ సంస్థలను ఉన్నత స్థాయిలో ఒక సమాఖ్యగా ఏర్పడాలని, అప్పుడే స్థానిక వర్గాలవారి మధ్య జాతీయ ఐక్యతకు ప్రాతిపదిక కాగల సాంఘిక, నైతిక అనుబంధం ఏర్పడగలదని కూడా కృష్ణమాచారి అన్నారు.

ఐరోపాలో గ్రామీణ సహకార ఉద్యమాభివృద్ధి గురించి ప్రస్తావించి గ్రామీణులకు సన్నిహితులయిన సహకారులు వారే విశ్వాసాన్ని చూరగొనవారే అవసరాలను గడువుతూ వారిలో పొదుపరి తనాన్ని ప్రోత్సహించగలరని గ్రామీణ, నగర జీవిత విధానాలను సమన్వయ పరచగలరని కూడా అన్నారు. భారత దేశంలో సహకారోద్యమం పెక్కుమంది ఉత్తములైన కార్యకర్తలతో ప్రజోద్యమంగా వర్ధిల్లి ప్రజలకు ప్రజల సత్యశీలంలో నమ్మకం ఏర్పడిందని చెప్పి గ్రామీణ ప్రజల సహాయ సహకారాలను పూర్తిగా పొందాలని గ్రామ స్థాయిలో తలపెట్టిన కార్యక్రమములూ జయప్రదం కావాలంటే ఇవి రెండూ ముఖ్యమైనవి అని కూడా ఆయన అన్నారు.

సహకారము మానవత్వపు విలువలను వ్యక్తిగా, సమిష్టిగా పెంపొందింపచేసి ఉత్తమ వ్యక్తిత్వాన్ని, ఉత్తమ సమాజాన్ని రూపొందించగలరని, సమాజాభివృద్ధి ఉద్యమం లక్ష్యం కూడా ఇదేనని శ్రీ కృష్ణమాచారి అన్నారు. గ్రామీణ ప్రజల ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక అభ్యుదయ సాధనకు 6,30 లక్షల కుటుంబాల వారు తలపెట్టిన కార్యక్రమానికి తగు దోహదాన్ని చేకూర్చడమే సమాజ విజ్ఞాన కార్యక్రమ అభివృద్ధి ఉద్యమం లక్ష్యమని, దీనికి పునాదులు గ్రామాలలోనే వేయడాని, గ్రామీణ కుటుంబాలన్నీ ఒక పంచాయతీగా, ఒక సహకార సంస్థగా సంఘటితమై ఈ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించే బాధ్యతను స్వీకరించాలని, ఈ విధంగా స్వయం పాలిత మైన గ్రామీణ సంస్థలను ఉన్నత స్థాయిలో ఒక సమాఖ్యగా ఏర్పడాలని, అప్పుడే స్థానిక వర్గాలవారి మధ్య జాతీయ ఐక్యతకు ప్రాతిపదిక కాగల సాంఘిక, నైతిక అనుబంధం ఏర్పడగలదని కూడా కృష్ణమాచారి అన్నారు.

[ప్రస్తుతం ప్రారంభించిన పారిశ్రామిక విప్లవం సార్థకం కావాలంటే వ్యవసాయోత్పత్తి పెరగవలసి ఉందనీ, ఇందుకు ఉపాంగంగా గ్రామసీమలలో నిర్వ్యాపారంగా వుండే అంగబలాన్ని నిర్వ్యాపారాత్మక ప్రయోజనాలకు మళ్ళించి దేశం ఐశ్వర్యాన్ని పెంపొందించవలసి ఉందనీ, ఈ మహా కార్యక్రమం అంతా గ్రామాలలో ప్రజల కార్యక్రమంగా ప్రారంభం కావలసిందనీ, ఇందుకోసం ప్రతి కుటుంబం ప్రణాళికను తమస్వంత ప్రణాళికగా భావించి అధికోత్పత్తి ద్వారా, మితవ్యయం ద్వారా యథాశక్తితో తోడ్పడాలని ఉద్బోధించారు వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధి సంఘం 12వ సమావేశం ముగిసిన వెంటనే జరుగుతున్న యీ అసమాన్యమైన మహా సభకు ఒక ప్రత్యేక ప్రాధాన్యం కలదని చెబుతూ శ్రీ కృష్ణమాచారి భారత దేశ ఆర్థికాభ్యుదయ సాధనకు యీ ఉభయ ఉద్యమాలు ఏవిధంగా దోహదం చేయగలవో సోదాహరణంగా నిరూపించడానికి ప్రయత్నించారు. ఆర్థికాభ్యుదయ సాధన నగర, గ్రామీణ జీవితాలను రెండిటిని కలుపుతూ జాతీయ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసే సమగ్ర క్రమంగా ఉండాలని అన్నారు ఇందుకోసం గ్రామ స్థాయిలో విశాలమైన ప్రాతిపదికపై అభ్యుదయ ప్రణాళికలు రచించబడాలని చెప్పి గ్రామీణ ప్రజల సహాయ సహకారాలను పూర్తిగా పొందాలని గ్రామ స్థాయిలో తలపెట్టిన కార్యక్రమ

జంట నగరాల కార్పొరేషన్ మేయర్ల ఎన్నికలు

హైదరాబాద్, జూలై 23

హైదరాబాద్, సికిందరాబాద్ కార్పొరేషన్ల మేయర్ల ఎన్నికలు జూలై 31 వ తేదీనాడు జరుగుతాయి.

ఈ సందర్భంలో మేయర్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థిని ఎన్నికోవాలనికోరి సికిందరాబాద్ కాంగ్రెస్ కార్పొరేటర్లు జూలై 29వ తేదీన, హైదరాబాద్ కాంగ్రెస్ కార్పొరేటర్లు జూలై 30వ తేదీన సమావేశాలు జరుపుతారు. ఈ సమావేశాలలో పరిశీలకుడుగా పాల్గొనటానికి పి.సి.సి. శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డిని నియమించినది.



ఏజంట్లు: రాణి అండ్ కో 20, సుంకురామచెట్టివీధి, మద్రాసు-1
ఆంధ్ర ఏజంట్లు: పెన్ ఇండియా, విజయవాడ

హేమా
కుంకుడుకాయ పొడి
ఏజన్సీకై దరఖాస్తు పంపండి
అమృత్ మాన్యుఫ్యాక్చరింగ్ కం., 588, ట్రిప్లికేన్ హైరోడ్, మద్రాసు-5.

రు. 6/- కు వాచీ

15 జ్యూయల్స్ రిస్టు వాచీ 5 సంవత్సరాల గ్యారంటీతో రు. 6-కు మీకు చెయిన్ సిస్టమ్ స్కీంక్రింద దొరుకును. పోస్టేజి అదనం. మా కామని సెంటు ప్రచారం చేయడానికి ఈ స్కీము ప్రవేశపెట్టబడినది. పూర్తి సంతృప్తి కలుగును. లేనిచో సొమ్ము వాపసు. వేడి వ్రాయండి:
LONDON COMMERCIAL Co
P.B. 2 (W-55) AMRITSAR



ముద్రణ * ప్యాకింగ్
లేఖనము * ర్యాపింగులకు

సిర్పూరు
కాగితమును

ఉపయోగించండి

ఆర్టుపేపర్, క్రోమోబోర్డులతో సహా అన్ని రకములైన కాగితములను తయారు చేయువారు

క్రీమ్‌లెయిడ్, కలర్ ప్రింటింగ్

మా ప్రత్యేకత

ది సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్

సిర్పూర్-కాగజ్‌నగర్, సెంట్రల్ రైల్వే.

పరిశ్రమల ఉత్పాదక శక్తి

దేశవ్యాప్తంగా ఉద్యమం ప్రారంభించటానికి ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 23

వచ్చే కొన్ని నెలలలో ఉత్పాదక శక్తిని పెంపొందించటానికి గాను దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించాలని జాతీయ ఉత్పాదక మండలి నేడు నిశ్చయించినది.

పరిశ్రమలలోపల సాంకేతిక మార్పిడిని పెంపొందించి, తీవ్ర పరిశీలనను జరపటానికి గాను ఉత్పాదక దళాలు మించబడతాయి. విషయ పరిశ్రమ దళాలు అవి రెండు దళాలకు దళాల నిర్వహణ జరుగుతుంది. విషయ దళాలలో వివిధ పరిశ్రమల ప్రతినిధులు పాలుపంచుకుంటారు. పరిశ్రమ దళాల విషయంలో అఖిల భారత స్థాయిలో నియామకం జరుగుతుంది. ఒక్కొక్క దళం ఒక్కొక్క పరిశ్రమకు సంబంధించిన ప్రత్యేక సమస్యలను పరిశీలిస్తుంది. అభివృద్ధి చెందిన అనుభవాల దృష్ట్యా ఇతర పరిశ్రమలకు అభివృద్ధికి దళాలు దోహదం చేకూరుస్తాయి.

జాతీయ ఉత్పాదక మండలి అఖిల భారత స్థాయిలో ఏర్పాటు చేసిన నిపుణుల సమావేశం అయిదా పడిరది. ఇవన్నీ ఈ సమావేశం వచ్చే అక్టోబర్ నెలలో జరగనలదని తెలుస్తున్నది.

బొంబాయిలో చేనేత బోర్డు కార్యాలయం

మద్రాసుకు తరలించాలని విజ్ఞప్తి

మద్రాసు, జూలై 23

అఖిల భారత చేనేత బోర్డు, అఖిల భారత చేనేత వస్త్రాల సహకార మార్కెటింగ్ సొసైటి ప్రధాన కార్యాలయాలను బొంబాయి నుంచి మద్రాసుకు మార్చాలని నిన్నటి దినం ఇక్కడ జరిగిన ప్రాథమిక నేత సహకార సంఘ వ్యవహారాల సమావేశం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది.

రాష్ట్ర చేనేత సహకార సంఘాలలో మిగిలిపోయిన నిల్వలను తీసుకొని వాటి అమ్మకానికి ఏర్పాట్లు చేయాలనీ, అంతేగాక 25 అక్షరములతున రుణాలను మంజూరు చేయాలనీ సమావేశం ఒక తీర్మానంలో సూచించినది. చేనేత వస్త్రాలపై తగ్గింపు సౌకర్యాన్ని ఎప్పుడూ అమలు జరపాలని సమావేశం సూచించినది.

సిరిసిల్లలో సాహితీ సమ్మేళనం

సిరిసిల్ల, జూలై 24

సిరిసిల్ల హైస్కూలు ఆవరణలో జూలై 19వ తేదీన సాయంకాలం శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనంగారి అధ్యక్షతన ఒక సాహితీ సమావేశం జరిగినది. ఆహ్వాన సంఘ అధ్యక్షులు సిరిసిల్ల తహసిల్దార్ శ్రీ ఎ. బి. నరసారెడ్డి స్వాగత వక్తలు చదివారు. సిరిసిల్ల తాలూకా వేగులవాడ భీమకవి, సి. నారాయణ రెడ్డి మొదలైన ప్రభృతి కవులకు పుట్టిల్లు అని ఆయన పేర్కొన్నారు.

శ్రీ దివాకర్ల వెంకటావధాని నన్నెచోడుని కవిత్వంపై ప్రసంగించారు. శ్రీయుతులు కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి, సి. నారాయణరెడ్డి, బాపురెడ్డి నరహరి మొదలైన కవులు ఉపన్యసించారు.

ఆ తర్వాత శ్రీ కె. భూమయ్యగారి పట్టిపూర్తి సన్మానసభకు శ్రీ సి. నారాయణరెడ్డి ప్రారంభోపన్యాసం కావించారు. సిరిసిల్ల హైస్కూలు హెడ్ మాస్టర్ మొదలైన వారు ఉపన్యసించారు. కవి సమ్మేళనానికి శ్రీ సి. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

జూలై 20వ తేదీ సోమవారం ఇక్కడ ఆంధ్రభాషా నిలయానికి ప్రారంభోత్సవం జరిగింది.

మటూరు గ్రామంలో పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం

నల్గొండ, జూలై 23

భువనగిరి పంచాయతీ సమితి జిల్లా ప్రాంతంలోని మటూరు గ్రామంలో కొత్తగా నిర్మించబడిన పాఠశాల భవనానికి నల్గొండ జిల్లా కలెక్టర్ శ్రీ శ్రావణ కుమార్ ప్రారంభోత్సవం చేశారు.

ప్రజలు విరాళాలతో పాఠశాల భవనాన్ని నిర్మించుకొనటం ప్రశంసనీయమని శ్రీ శ్రావణకుమార్ అన్నారు. ప్రజలు తగినంతగా విరాళాలను ఇచ్చిన పక్షంలో కావలసినన్ని వధకాలకు ప్రభుత్వ సహాయం లభించగలదని ఆయన అన్నారు.

అన్నింటికన్నా ముఖ్యంగా ప్రజలు ఆమోదించిన గ్రామోత్పత్తి పథకాల ద్వారా వారి జీవన ప్రమాణాలు వృద్ధి పొందించడానికి వారి శక్తిసామర్థ్యాలు పెంపొందేట్లు చేయగలగడం అని ఆయన వివరించారు.

హైదరాబాద్, జూలై 24

హైదరాబాద్ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జి శ్రీ నాగశ్రీ ప్రసాద్ అకాల మరణానికి గవర్నర్ సచార్ ప్రభుత్వ గెజెట్‌లో సంతాపం ప్రకటించారు.

72వ
శాఖ ప్రారంభం

కెనరా బ్యాంకువారు, తమ 72వ శాఖయిన

భావనగర్ బ్రాంచిని

"మెహతా ఛాంబర్స్"
లోఖండ్ బజార్, మహాత్మా గాంధీరోడ్

భావనగర్‌లో

గురువారం, 1959 ఆగస్టు 6వ తేదీన ప్రారంభిస్తున్నారని సంతోషపూర్వకంగా ప్రకటిస్తున్నారు

కెనరా బ్యాంక్ లిమిటెడ్

వ్యవస్థాపన : 1906

ఆకాశవాణి

ఆదివారం, జూలై 26, 1959

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ [స్టూ.కి.] లలి జాతీయ ఉత్పాదక మండలి నేడు 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తి రంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 అమరవాణి: సంస్కృత కార్యక్రమము (విజయవాడ నుండి కిలే) 7-30 విజయవాడ నుండి కిలే 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 వి. వి. పాటన్‌కర్ (గ్రా. కి.) 8-45 పిల్లలకు కొత్త పాటలు 9-00 పిల్లల కార్యక్రమము [హిందీ] 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ [గ్రా.కి.] 1-00 రంగవల్లి సాంఘిక సంక్షేమము: పట్టణములో సంక్షేమ కార్యక్రమాలు [ప్రసంగము] మీరు కోరిన పాటలు [గ్రా.కి] 1-30 ప్రాదేశిక సుగమ్ సంగీత్ [గ్రా. కి.] 1-50 తెలుగులో వార్తలు 2-00 శాస్త్రీయ సంగీత్ [గ్రా. కి] 2-10 ఉర్దూలో వార్తలు 2-30 జాంవినోదం, పిల్లల కార్యక్రమము [హిందీ] 3-00 సోలో టీన్ క్విజ్: నాటిక 3-00 సాయం 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 నగరవాణి 7-00 తెలుగులో వార్తలు 7-15 కన్నడ కార్యక్రమము 7-30 నాటిక: (హిందీ) 8-00 ఛత్రసీమ (గ్రా. కి.) 8-30 మేటర్స్ ఆఫ్ మొమెంట్ (ఢిల్లీ నుండి) 8-50 సుగమ్ సంగీత్ (గ్రా. కి) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఆంధ్రదేశపు జానపద గీతాలు: 9-35 సుగమ్ సంగీత్ (గ్రా. కి.) 10-00 భక్తి రంజని 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 పద్మా గోపాలకృష్ణన్, వి. వి. కనకదుర్గ: వయొలిన్, వి. ఎస్. లక్ష్మి నారాయణ్: మృదంగం 9-30 ప్రసార సమాప్తి.

80.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 శాస్త్రీయ సంగీతం [గ్రా. కి] 2-20 హైదరాబాద్ ఎ వలె 3-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, ఆడవి మల్లెలు: ఆటవిక సంక్షేమ కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 పద్మా గోపాలకృష్ణన్ 8-00 హైదరాబాదు ఎ వలె 9-15 లయ చిత్రం [గ్రా. కి.] 9-30 హైదరాబాదు ఎ వలె 10-3 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, ప్రసార తరంగిణి, వాద్య సంగీతం 6-40 భక్తిరంజని: వెంకటాద్రి స్వామి కీర్తనలు 7-00 తెలుగులో వార్తలు. 7-15 అమరవాణి: సంస్కృత కార్యక్రమము కథానిక 7-30 బాలమురళీ కృష్ణ మేళరాగ కీర్తనలు 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 పాల వెల్లి, పేదరాశి పెద్దమ్మ కథలు 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 శిష్టు బ్రహ్మయ్యశాస్త్రి 1-00 రంగవల్లి: స్త్రీల కార్యక్రమము 1-30 గానసుధ 1-50 తెలుగులో వార్తలు 2-00 లలిత సంగీతం (స్టూ.కి) 2-20 బాలవినోదం, పిల్లల కార్యక్రమము 3-00 శ్రీ వైకుంఠం ఎస్. పరమశివం పిళ్ళ (తిరుచ్చి నుండి కిలే) 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఉత్తర కుశలోపరి-శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-40 లలిత సంగీతం: మాధవపెద్ది రామస్వామి 8-00 శిష్టు బ్రహ్మయ్య శాస్త్రి: వయొలిన్ 8-30 ఢిల్లీ నుండి కిలే 8-45 బాధ, భయాందోళ్ళ (గ్రా.కి.) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 లలిత సంగీతం: మాధవపెద్ది రామస్వామి 9-30 ఆంధ్ర దేశపు జానపద గీతాలు (మద్రాస్ నుండి కిలే) 9-50 విలాయత్ ఖాన్: సితార్ (గ్రా.కి.) 10-00 భక్తి రంజని 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

న్యూఢిల్లీ, జూలై 23

వచ్చే లోకసభ సమావేశాలలో 224 అధికార తీర్మానాలు ప్రతిపాదించటానికి నోటీసులు వచ్చాయి. ఆగస్టు 3వ తేదీన సమావేశాలు ప్రారంభమవుతాయి. బ్యాంకులకు జాతీయం చేయాలన్న కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రామ తీర్థానికి బాలట్‌లో ప్రథమ స్థానం దక్కినది.

లఘుపరిశ్రమలకు రుణ సౌకర్యాల విస్తరణ సమస్య

రాష్ట్ర ప్రభుత్వాలు హామీ లిచ్చే పద్ధతిని ప్రవేశపెట్టాలని చర్చా గోష్ఠి అభిప్రాయం

హైదరాబాద్, జూలై 23

లఘు పరిశ్రమలకు రుణాలిచ్చే వారికి రాష్ట్ర ప్రభుత్వాలు హామీలిచ్చే పద్ధతిని ప్రవేశపెట్టినట్లయితే ఈ రంగంలో ఆర్థిక సంస్థల కార్యక్రమాల విస్తరణకు అవకాశముంటుందని దేశంలో లఘుపరిశ్రమలకు ఆర్థిక సహాయం ఇచ్చే విషయంపై ఇక్కడ జరిగిన అఖిల భారత చర్చా గోష్ఠి అభిప్రాయపడినది.

రిజర్వ్ బ్యాంక్ అధ్వర్యంలో జరిగిన ఈ నాల్గు రోజుల చర్చా గోష్ఠిలో లఘు పరిశ్రమలతో సంబంధం కల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాధికారులు, ఆర్థిక నిపుణులు, బ్యాంకింగ్ సంస్థలు, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. రిజర్వ్ బ్యాంక్ డిప్యూటీ గవర్నర్ శ్రీ వి. వెంకటప్పయ్య గోష్ఠికి అధ్యక్షత వహించారు.

సమాజాభివృద్ధి గురించి సూచన

(2 వ పేజీ తరువాయి)

తయారు చేయడం, బ్లాకు పథకాలలో వ్యవసాయ పాడిపంటలు, సహకార చిన్న నీటి వనరులు చేరి వుంటాయి. ఈ పథకాలలో ఆయా గ్రామాల విషయం కూడా వివరించారు. ప్రతి గ్రామంలోని వారితోనూ చర్చించి యివి తయారు చెయ్యాలి.

గ్రామ పథకంలో మొదటిది ఆ గ్రామం వున్న బ్లాకు పథకంలో అప్పటికే సొమ్ము మంజూరై వున్న ఆ గ్రామం తాలూకు అభివృద్ధిని గురించి అంశాలు, రెండోది వీటి రీత్యా సాధ్యమైనంత లాభమూ పొందడానికి గ్రామంలో ప్రత్యేక పథకాలు. ఈ రెండో దానిలో సాంప్రదాయ సిద్ధంగా వుండేకొన్ని పద్ధతులు కర్దు. అంటే సేద్యపు కాలువల నుంచి, కయ్యాలు, పడియలు తవ్వడం, కట్టల రక్షణ, గ్రామానికి కావల్సిన విత్తనాల పెంపకం, ఎరువు ఉత్పత్తి ఇవన్నీ వస్తు రూపంలో సన్నకారు రైతులకి, కౌలుదార్లకి పంచిపెట్టడంవంటి పనులు. గ్రామ పథకంలో ఋణకల్పన సౌకర్యం కూడావుండాలి. ఈ సందర్భంలో పంచాయితీకి, సహకార సంఘానికి బాధ్యత వుండాలి. వీటికి గ్రామ సేవకులు, బ్లాకు వుద్యోగులు బ్యాంకుల ప్రాంచీలు సాయపడాలి సమాజ అభివృద్ధి సంస్థ యీ గ్రామ పథకాల ద్వారా అన్ని వ్యవసాయ ఉత్పత్తి పథకాలు విజయవంతమయ్యేట్లు కృషి చెయ్యాలంటూ శ్రీ కృష్ణమాచారి, ఒక గ్రామ పథకం తయారైన వెంటనే వరవతి సౌకర్యాలన్నీ కూడా సహకార సంఘం ద్వారా నిర్వహింపబడాలన్నారు. ఈ వరవతి సౌకర్యం పొందాలంటే కొంత సొమ్ము సెక్యూరిటీగా చెల్లించాలి. అందరికీ యీ శక్తి లేదు. కాబట్టి నూరింట డెబ్బయి 80,40 కుటుంబాలు మాత్రమే సహకార సంఘాలవల్ల యీ రీత్యా లాభం పొందకలుగుతున్నాయి. నిజానికి కేవలము వ్యవసాయకమైన వ్యవస్థ యేదీ కూడా దృఢంగా వుండటం జరగదు. శాస్త్రీయ వ్యవసాయం, విభిన్నమయిన ఆర్థిక వ్యవస్థ మొదలయిన వాటివల్ల పూర్తి ఉపాధి యేర్పరచడంవల్లనే ఇది సాధ్యం. ఈలోగా రాష్ట్రాల్లో భూస్వామ్య సంస్కరణలు, కౌలుదార్ల కు శాశ్వతమయిన హక్కులు యివ్వడం ద్వారాను, ఈ గ్రామోత్పత్తి పథకాల ద్వారాను కొంత పరిష్కారం జరుగుతుంది.

సహకారోద్యమం సూత్రం ఒక్క వ్యవసాయోత్పత్తిలోనే కాక అరోగ్యం, పాల సప్లయి, వృత్తులు, పాడకంబార్లు మొదలయిన విషయాలకి కూడా వర్తిస్తుందన్నారు. సహకార వ్యవసాయం గురించి ప్రసంగిస్తూ శ్రీ కృష్ణమాచారి అందరూ ఒక్క విషయం గమనించాలన్నారు. ప్రభుత్వం చక్కని నమూనాలుగా ఉండగలిగిన ఉమ్మడి వ్యవసాయ సంఘాలు యేర్పరచడానికి తప్ప కుదరేమి చెయ్యలేదు. ప్రజలు నీతిలో నేరాలని నిర్బంధించే ప్రశ్న లేనే లేదు. ఏ సందర్భంలోనైనా సహకారం అన్నది కేవలము స్వచ్ఛందకమయిన విషయం. ఎంత వరకు కలిసి పని చేయవచ్చునో, ఏ పరతులమీద కలిసి ఉండవలసిందీ నిర్ణయించవలసినవారు ప్రజలు. సహకారోద్యమం ప్రజోద్యమం కావాలన్నదే ప్రభుత్వ విధానమన్నారు శ్రీ కృష్ణమాచారి. కాబట్టి అన్ని స్థాయిలలోను అనధికారమైన సాయకత్వాన్ని నమీకరించ గలగాలి, అధికార యంత్రాంగం కూడా సమర్థవంతమైన పాలుపంచుకోవాలి గ్రామ నాయకుల శిక్షణకి ప్రత్యేక ప్రాముఖ్యం వుండాలి. బ్లాకు, జిల్లా స్థాయిలలో అనధికార కార్యకర్తల తర్ఫీదు, బ్లాకు సహకారోద్యోగులకు, గ్రామోద్యోగులకు పునశ్చరణ తరగతులు వుండాలి. విద్యారంగంలో సమాజాభివృద్ధి సహకార వ్యవహారాలు ముఖ్యాంశాలుగా వుంటే రేపటి నాయకులైన నేటి యువతీ యువకుల్లో యీ ఉద్యమం పట్ల ఉత్సాహం యేర్పడుతుంది. పెద్దన ఖర్చు రీత్యా చూస్తే ప్రభుత్వ సాయంతో ప్రజల స్వచ్ఛంద కృషిపై సాధించగలవి తగినంతగా లేవని, యింకా కృషి జరగాలని ఆయన అన్నారు. అధికారయంత్రాంగం అన్ని స్థాయిల్లోనూ సమర్థం కావాలి. ఎక్కడ లోపాలుంటే అవి సరాలి.

రాజధాని వార్తలు

ఉత్తర కాశీ నివాసి స్వామి చిన్మయానందజీ ఈ నెల 25 వ తేదీన బొంబాయి నుంచి రాజధానికి విమానంలో వస్తారు. 26 వ తేదీన ఆయన కాశీనాథ వెళ్ళి 30 వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

భారతీయ విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ గోపాలకృష్ణన్ గురువారం నాడు రాజభవన్‌లో గవర్నర్ శ్రీ సచార్‌ను కలుసుకొన్నారు. వరంగల్ ఇంజనీరింగ్ కళాశాల సీట్ల కేటాయింపు విషయమయి తెలంగాణా విద్యార్థుల వైఖరిని ఆయన గవర్నర్‌కు వివరించారు.

ఈ నెల 26 వ తేదీన బంజారాహిల్సులోని శ్రీ వి. కె. నెహ్రూగారి ఇంట్లో "సర్వోదయ పాత్ర" పారితోషికం జరగుతుంది. అఖిల భారత హరిజన సేవా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి రామేశ్వరి నెహ్రూ అధ్యక్షత వహిస్తారు.

పద్మశాలి వసతి గృహంలో ప్రవేశం కోసం దరఖాస్తు పెట్టిన విద్యార్థులు ఈ నెల 26 వ తేదీన 9-30 గంటలకు హాస్టల్ వద్ద ఇంటర్వ్యూకు హాజరుకావాలని కార్యదర్శి శ్రీ శ్రీరాములు ప్రకటించారు.

బంగారం

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

ఉప్పుగూడ, హైదరాబాద్.
శుక్రవారం 24-7-59

నన్నబియ్యంకొత్తవి	69-0-0 77-0-0
దొడ్డు బియ్యం	62-12-0 64-8-0
బియ్యం అక్కుళ్లు	66-8-0 67-0-0
13 నెం. బియ్యం	65-14-0 68-0-0
తెల్ల తొన్నలు	45-0-0 48-8-0
చట్టి "	39-0-0 41-0-0
పసుపు	67-0-0 86-0-0
శనగలు	44-14-0 48-0-0
ఉలవలు	39-0-0
బెల్లము	61-0-0 68-0-0
మిర్చి దొడ్డు	210-0-0 270-0-0
చింతపండు	120-0-0 161-0-0
ఉల్లిగడ్డ	16-0-0 22-0-0
గోధుమలు	80-0-0 85-0-0
ఎర్రగోధుమలు	66-00 69-0-0
మక్కగోధుమలు	77-0-0 —
కుసుమలు	66-0-0 57-8-0
నువ్వులు	100-0-0 118-0-0
ఇలాతిపలుకు చి॥	66-0-0 69-0-0
ఇలాతిపలుకు పె॥	100-0-0 —
ఆముదాలు	64-0-0 —
పత్తిగింజలు	40-8-0 —
నూనె (12 సేర్లు)	18-5-0 —
కందిపప్పు పె॥	90-0-0 91-0-0
కందిపప్పు చి॥	82-0-0 88-0-0
మినపపప్పు	75-0-0 —
పెసరపప్పు	80-0-0 85-0-0
శనగపప్పు	53-0-0 57-0-0
సిరశనగపప్పు	77-0-0 77-8-0
లంకపప్పు	62-0-0 65-0-0
ధనియాలు	195-0-0 135-0-0
యిలాతిబాదాము	— 69-0-0

వెండి, బంగారం ధరలు

దెబ్బడ భూమయ్య నారాయణ దుకాణం

సిద్ధిఅంబర్ బజార్, హైదరాబాద్

శేజాపు బంగారం	118-25
కిసాన్ మార్కు బిల్లలు	118-50
వెండి కు 100కి	195-50
వెండి కు 1కి	1-97
నగదక్	79-00

అనంతపురం

హైదరాబాద్, జూలై 24

హైదరాబాద్ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జి శ్రీ నాగశ్రీ ప్రసాద్ అకాల మరణానికి గవర్నర్ సచార్ ప్రభుత్వ గెజెట్‌లో సంతాపం ప్రకటించారు.

KANAN DEVAN TEA

కనన్ దేవన్ టీ కంపెనీ

ప్రపంచంలో అందరికంటె అధికంగా తేయాకును ఉత్పత్తిచేయును. గత 65 సంవత్సరాలనుంచి ప్రపంచమంతటా ఈ "టీ" కోరబడుచున్నది.

శుభ వార్త

వరంగల్ మరియు హనుమకొండలో గల హోటళ్ళ యజమాన్లకు హనుమకొండలో కనన్ దేవన్ టీ కంపెనీ బ్రాంచ్ ఒకటి తెరువబడినది. మా "హోటల్ బ్లెండ్" హోటళ్ళలో వాడడానికి ప్రసిద్ధి గాంచినది. హోటలు యజమానులు ఒకసారి ఉపయోగించితే తెలియగలదు

ఏజంట్ కనన్ దేవన్ టీ:- ఎస్. ఏ. అండ్ సన్స్
(Alied) సికింద్రాబాద్, హైదరాబాద్.

లఘు పరిశ్రమల వారు
మీ ఫ్యాక్టరీ పేరు రిజిష్టరు చేయించుకోండి

మీ పేరు రిజిష్టరు చేయించుకొని ప్రభుత్వం నుండి సాంకేతిక విజ్ఞతను, ఆర్థిక మొ॥ సహాయాలు పొందండి. శాస్త్రీయ పద్ధతులలో మీ ఫ్యాక్టరీ అభివృద్ధి చేసుకోండి

మీకు సహాయం చేసే వారు

సాంకేతిక సహాయానికి — లఘు పరిశ్రమల సేవా సంస్థలు
(న్యూఢిల్లీ, కలకత్తా, మద్రాసు, బొంబాయి, లూధియానా, కాన్పూరు, గౌహతి, పాట్నా, కటక్, ఇందోరు, విశాఖపట్నం, తెనుగూరు, హైదరాబాదు, జయపూరు, శ్రీనగరు)

విక్రయ సదుపాయాలకు — జాతీయ లఘు పరిశ్రమల వ్యవస్థ
[న్యూఢిల్లీ, బొంబాయి, మద్రాసు, కలకత్తా]

ఆర్థిక మొ॥ సహాయానికి — శాస్త్రాలలోని పరిశ్రమల శాఖ డైరెక్టర్లు

రిజిస్ట్రేషను ఫారములకు ఈ క్రింది వారికి వ్రాయండి:

పరిశ్రమల శాఖ డైరెక్టరు
లేక మీ రాష్ట్రంలోని జిల్లా పరిశ్రమల ఆఫీసర్లు

DA 59/51

అన్న శుభకార్యములందును పండుగ వేడుకలందును ఇచ్చే బహుమానం

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ యొక్క పవర్ మొత్తాలలోగల

3-సంవత్సరాల రొక్కపు సర్టిఫికేట్లు మరియు 5-సంవత్సరాల రొక్కపు సర్టిఫికేట్లు

క్రమక్రకారం పాలకు 4% వడ్డీయు పాలకు 4½% వడ్డీని సమకూర్చునట్టివి.

SBH

అన్ని బ్రాంచీలందు వివరములు లభించును

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
హెడ్ ఆఫీసు, హైదరాబాద్, దక్కన్ (ఆంధ్ర ప్రదేశ్)

ఆంధ్రప్రదేశ్, బొంబాయి పట్టణము మరియు రాష్ట్రమందు, మైసూర్ రాష్ట్రము మరియు మద్రాసు పట్టణమందును, 50 కంటె ఎక్కువగా నున్న బ్రాంచీలద్వారా మీకు సేవచేయుచున్నది.

SBH-4-TEL

వెనీస్ ప్రదర్శనలో భారతీయ చిత్రం

బొంబాయి, జూలై 23

వెనీస్‌లోని అంతర్జాతీయ చలనచిత్ర కళా ప్రదర్శనలో ఈ సంవత్సరం ఆగస్టు 20, 21 తేదీలలో నిర్వహించనున్న వార్తా చిత్రాల ప్రదర్శనానికి పంపేనిమిత్తం భారత ప్రభుత్వ ఫిల్మ్స్ శాఖ ఫ్రెంచి భాషా వ్యాఖ్యాన సహితమైన ఒక భారతీయ వార్తా చిత్రాన్ని ప్రత్యేకంగా తయారు చేశారు.

ఈ వార్తాచిత్రం పాడుగు సుమారు 2,000 అ ఖండ ప్రధానమంత్రి భూదాన్ పర్యటన, భాక్రా అనకట్ట నిర్మాణం, కాంబోడియా చమురు అన్వేషణ కార్యక్రమం, భారత దేశంలో దక్షిణమూ కార్యక్రమాలు, భారత దేశంలో తయారయ్యే ఫర్నిచర్ యొక్క సంప్రదాయ సిద్ధమయిన నమూనాల ప్రదర్శనం, ఢిల్లీలోని జానపద నృత్యోత్సవాలకు సంబంధించిన విశేషాలు, దృశ్యాలు ఆ వార్తా చిత్రంలో వున్నాయి.

క్రిమినల్ కోడ్ పరిశీలన

న్యూఢిల్లీ, జూలై 23

1898 వ సంవత్సరపు క్రిమినల్ కోడ్‌లో వ్యవహారాల పట్టిను లా కమిషన్ మళ్లీ పరిశీలిస్తున్నారు. ఇందులో ఏవేవి కొత్తగా చేర్చవలసినది, అవి ఎలా జరగవలసిందీ, వీరు సూచిస్తారు.

వ్యక్తులూ, సంస్థలూ తమకు అభిప్రాయాల్ని, సంయుక్త కార్యదర్శి, లా కమిషన్, 5, జోర్‌బాగ్, న్యూఢిల్లీ-3 అనే చిరునామాకు 1959 అగస్టు 31 వ తేదీలోగా పంపుతారు.

కచ్ జిల్లా వరదలలో మరొక వ్యక్తి మృతి

రాజకోట, జూలై 23

కచ్ జిల్లాలో వరదల ఫలితంగా మరొక వ్యక్తి మరణించడంతో మృతుల సంఖ్య 22 వరకు పెరిగినది.

వరదలవల్ల రోడ్డు మునిగిపోయిన కారణంగా ఒక్కసారి ప్రాంతం నుంచి ఖుజ్ పట్టణానికి రాకపోకలు స్తంభించాయి.

6వ సంయుక్త వారం
అశోక్ పిక్చర్స్ వారి
రాణి రూపమతి
అశోక్ మనోహర్
హైదరాబాద్ సికిందరాబాద్
శీశ్ మహల్
అమీర్‌పేట
ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30
మనోహర్‌లో అదివారం 26 వ తేదీన రాత్రి 1-30 కి ప్రదర్శన ఆరంభం.
— శ్రీ సి. శ్రీ పిక్చర్స్ రిలీజ్ —
(TKUPIX)

తృతీయ ప్రణాళికలో సాంకేతిక విద్య

సౌకర్యాలు అధికం చేయడానికి కృషి

న్యూ ఢిల్లీ, జూలై 23

తృతీయ పంచవర్ష ప్రణాళికకు సాలుకు డిగ్రీ కోర్సుల్లో పని చేయడానికి 15,000 మందీ, డిప్లొమా కోర్సుల్లో పని చేయడానికి 30,000 మందీ సాంకేతికోద్యోగులు కావాలని అంచనా. ఇందు కోసం భారత ప్రభుత్వం ఇప్పుడు ఉండే ఇంజనీరింగు కళాశాలల్లో సాంకేతిక సంస్థల్లో ఇప్పుడు వీరు చేర్చుకునే దానికి రెండింతలు మందిని చేర్చుకోవచ్చునని తెలియ జేస్తారు.

కేంద్ర వైజ్ఞానిక పరిశోధనల సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి, ప్రొఫెసర్ ఎం.ఎన్. థాకర్ ఇటీవల న్యూఢిల్లీలో రాష్ట్ర విద్యాశాఖల కార్యదర్శుల సమావేశంలో యీ విషయం వెల్లడి చేశారు. తృతీయ పంచవర్ష ప్రణాళికలో విద్యా అభివృద్ధి పథకాలను తయారీకోసం కొన్ని చర్చలు జరపడంకోసం యీ సమావేశం జరిగింది.

సాంకేతిక విద్య విచారించిన బృందం వారు కూడా ఇంజనీరింగు కాలేజీలూ, సాంకేతిక సంస్థలూ వారు చేర్చుకునే విద్యార్థుల సంఖ్య అధికం చేయాలని సిఫార్సు చేసి వున్నారన్నారు. ప్రొఫెసర్ థాకర్. ఈ పెరుగుదల సంఖ్య అధికం చేయాలని సిఫార్సు చేసి వున్నారన్నారు ప్రొఫెసర్ థాకర్. ఈ పెరుగుదల సంఖ్య 120 నుండి 240 డాకా ఉండవచ్చనీ, ఇది ఇంకా యెక్కువ చేయవచ్చునీ గూడా ఆయన చెప్పారు.

పై విధంగా చేయకపోతే కొన్ని కళాశాలలూ, సంస్థలూ క్రొత్తగా స్థాపించాలనీ, ఆ పని ఇక వాయిదా వేయడంవల్ల ప్రయోజనం లేదనీ ఆయన అన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు: "ఈ యింజనీరింగు, పాలిటెక్నిక్ విద్యార్థులెక్కువమంది ఉద్దేశ్యములు కాకపోవడంవల్ల, తదితర కారణాలవల్ల వృథా అయిపోతున్నారు. ఇలా జరగకుండా ఉండడానికి మంచి అర్హతలు గల వారిని చేర్చుకోవడం, విద్యార్థి వేతనాలు, అప్పులూ మొదలైన సౌకర్యాలూ కలగచేయాలని విధానరచనా బృందం సిఫార్సుచేశారు.

పార్ట్‌టైము కోర్సులు, మనదేశంలో బొంబాయిలోనూ, కలకత్తాలోనూ రెండునంస్థల్లోతప్ప యింకెక్కడాలేవు ఈ సౌకర్యాలు కలిగిస్తే తృతీయ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమయ్యేటప్పటికి వీటన్నసంస్థల్లో కలుగచేయాలని యీ బృందం సిఫార్సు.

పోస్టుగ్రాడ్యుయేటు తరగతుల్లో ఉన్నతశిక్షణకు సంబంధించిన విషయాల్ని గురించి గూడా యీ విచారణా బృందం ఆలోచిస్తోందనీ, యీ కార్యార్థం రాష్ట్రప్రభుత్వం ఒకకమిషన్‌ను నియమిస్తుందనీగూడా ప్రొఫెసర్ థాకర్ తెలియజేశారు.

ఆంధ్రప్రభ కేసు

హైకోర్టులో ఉభయ పక్షాల వాదనలు సమాప్తి

హైదరాబాదు, జూలై 23

ఆంధ్ర ప్రభ ప్రైవేట్ లిమిటెడ్ ఆడిటింగ్‌ను రద్దు చేయాలని కోరుతూ పెట్టుకొన్న మూడు రిట్ పిటిషన్లపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తులు శ్రీయుతులు పి. చంద్రారెడ్డి, పి. జగన్మోహనరెడ్డి ముందు వాదోపవాదాలు నేడు పూర్తయినవి. న్యాయమూర్తులు తమ తీర్పును తర్వాత వినిపిస్తారు.

తృతీయ ప్రణాళికలో వ్యవసాయ పథకాలు

సలహా సంఘం నియామకం

న్యూఢిల్లీ, జూలై 24

తృతీయ పంచవర్ష ప్రణాళికకు వ్యవసాయ పథకాలను రూపొందించడంలో తమకు సలహా చెప్పేందుకుగాను ప్రణాళికా సమితి ఒక సంఘం నియమించారు.

వివిధ సమస్యలను పరిశీలించేందుకు, ఉపసంఘాలను యేర్పాటుచేసేందుకూ, కొత్తగా సభ్యులను నియమించేందుకూ యీ సంఘానికి అధికారమిచ్చారు. ఈ సంఘమూ, వీరునియమించే యితర సంఘాలు ఎంత తరచుగా అవసరమైతే అంత తరచుగా న్యూఢిల్లీలో గానీ, యితర చోట్లగాని సమావేశమవుతాయి. ఈ సంఘపు తొలి సమావేశం సెప్టెంబరు నెలాఖరులో జరుగుతుంది.

ఈ సంఘానికి అధ్యక్షులు, ప్రణాళికా సమితి సభ్యులైన శ్రీ డి. నన్నారాయణ్. ఈ సంఘంలో సభ్యులు వీరు: శ్రీ ఎ. కె. గోపాలన్, ఎమ్. పి., శ్రీ అన్నాసాహెబ్ సహస్రబుద్ధే, అల్లూరి సత్యనారాయణ రాజు, ఎం. పి.; శ్రీ ఆశోక మెహతా, ఎమ్.పి.; డాక్టర్ బిషంభర్ సింగ్, ఎమ్, ఎల్. (ఉత్తరప్రదేశ్); శ్రీ బిషన్ మాన్ సింగ్; డాక్టర్ బి. ఎస్. గంగూలీ, ఢిల్లీ ఆర్థిక శాస్త్ర పాఠశాల డైరెక్టరు శ్రీ పి. మాయాదాస్; డాక్టర్ జి.వి. ఛేడ్కర్, ఎమ్. పి.; సర్దార్ సర్ మిత్ సింగ్, ఎమ్. ఎల్. ఎ. (పంజాబు); శ్రీ హరేకృష్ణ సింగ్; శ్రీ హరేంద్ర జె. పాటిల్; శ్రీ ఇందర్ సేన్ డోగ్రా; శ్రీ జయ్ సింగ్; శ్రీ జె. ఆర్ భోత్సురెడ్డి; సర్దార్ లాల్ సింగ్; ప్రొఫెసర్ మహేష్‌చంద్. అలహాబాదు విశ్వ విద్యాలయం; డాక్టర్ ఎమ్. డి. పటేల్ వ్యవసాయవిద్యాసంస్థ పిప్పిడి పాలు ఆనంద్ (బొంబాయి), శ్రీ మదన్ మోహన్ పాట్నాయక్, ఎమ్ ఎల్. ఎ. (ఒరిస్సా); శ్రీ మహమ్మద్ ఉమారుద్దీన్; ప్రొఫెసర్ ఎన్.జి.రంగా, ఎం. పి. శ్రీ రామ్ జెహారీ చౌదరి, శ్రీ రమేష్ కుమార్, ఎమ్, ఎల్. ఎ (మధ్య ప్రదేశ్); డాక్టర్ ఆర్. కె. టాండన్ ప్రభుత్వ వ్యవసాయ కళాశాల పిప్పిపాల్, కాన్పూరు; శ్రీ ఆర్. ఎమ్. దేశాయి, ఎమ్. ఎల్. ఎ. (మైసూరు); శ్రీ సత్వంత సింగ్. శ్రీ పాకూర్ అహమ్మద్ లేయాల్, ఎమ్ ఎల్. ఎ. (బీహారు); శ్రీ కాకుర్ దాస్ భార్గవ, ఎమ్. పి.; శ్రీ వి. కె. పలవైస్వామి గౌండర్, ఎమ్. ఎల్. సి. (మద్రాసు) శ్రీ వై. ఎమ్. పార్మెకర్.

ప్రణాళికా సమితి సంయుక్త కార్యదర్శి శ్రీ వి. కె. రావు, ఐ. సి. ఎస్. యీ సంఘంలో సభ్యులుగానూ, కార్యదర్శిగానూ పని చేస్తారు.

న్యాసాలాండ్‌లో హత్యాకాండకు కుట్ర

ఆరోపణ నిజం కాదని విచారణ సంఘం ప్రకటన

లండన్, జూలై 23

న్యాసాలాండ్‌లో ప్రభుత్వం ఆరోపించినట్టు హత్యలు, దురాగతాలు జరపటానికి ఆఫ్రికన్ కాంగ్రెస్ కుట్ర జరిపినట్టు రుజువు కాలేదని బ్రిటిష్ ప్రభుత్వం నియమించిన అధికార విచారణ సంఘం నేడు ప్రకటించినది.

న్యాయమూర్తి సర్ పాట్రిక్ డెవ్లిన్ విచారణ సంఘానికి అధ్యక్షులుగా వ్యవహరించారు. గత ఫిబ్రవరి నెలలో జరిగిన హత్యాకాండను గూర్చి, న్యాసాలాండ్ ప్రభుత్వ ఆరోపణను గూర్చి సంఘం విచారణ జరిపినది. గత ఫిబ్రవరి నెల సంఘటనలలో 50 మంది ఆఫ్రికన్లు మరణించారు. హత్యాకాండ సాగించటానికి ఆఫ్రికన్ కాంగ్రెస్ కుట్ర చేసినదనటానికి ప్రభుత్వం ప్రదర్శించిన సాక్ష్యాలు వమ్ముదగినవి కావనీ, అందువల్ల తిరస్కరించామనీ కమిషన్ నివేదికలో పేర్కొన్నది. హత్యాకాండ ఉదంతాన్ని గూర్చి ప్రధానమైన వ్యక్తులు ఇచ్చిన సాక్ష్యం నమ్మశక్యంగా లేదని కమిషన్ వ్యాఖ్యానించింది.

అంతర్జాతీయ స్కౌటు మహాసభ

ప్రత్యేక తపాలా ముద్ర

న్యూఢిల్లీ, జూలై 23

న్యూఢిల్లీలో యీ నెల 23 నుంచి ఆగస్టు మూడు వరకూ జరిగే 17 వ అంతర్జాతీయ స్కౌటు మహాసభ సందర్భంలో ప్రాచీన విజ్ఞాన భవనంలో జరగనున్న మహాసభ కాలంలో శాఖాధికారులు కంగా పనిచేసే సబ్-పోస్టాఫీసులో ప్రత్యేక తపాలా ముద్ర ఉపయోగిస్తారు ఈ ప్రత్యేక తపాలా ముద్ర వేయించుకోదల్చినవారు తమ కవర్లను స్వయంగా ఆ పోస్టాఫీసులో ఇవ్వవచ్చును. ఇతర ఊళ్ళవారు పోస్టేజి ఖర్చును జతపర్చి తమ కవర్లను యీ కింది చిరునామాకు పంపవచ్చు. సబ్-పోస్టుమాస్టర్, విజ్ఞాన భవన్, న్యూఢిల్లీ.

సిడ్నీ పారిశ్రామిక ప్రదర్శనం

భారత దేశపు శాల

న్యూఢిల్లీ, జూలై 22

మొన్నటి దినం ఇక్కడ ప్రారంభమైన సిడ్నీ పారిశ్రామిక ప్రదర్శనలో భారతదేశం మొదటిసారిగా పాల్గొన్నది. అతిస్వల్పకాలంలో, అత్యంత ఆకర్షణీయంగా అలంకరించబడిన భారత ప్రదర్శనశాలలో సుమారు వెయ్యి వస్తువులను ప్రదర్శించారు వాటిలో ముడి పదార్థాలూ, జనసామాన్య సరుకులూ, నూలు వస్త్రాలూ, తివాసీలూ, కంబళ్లూ, కొల్హాపూర్ చాపలూ, అహార పదార్థాలూ, చేతి తయారీ వస్తువులూ, క్రీడా పరికరాలూ వున్నాయి.

అలంపూరులో దంపుడు బియ్యపు సహకార సంఘం

అలంపూరు, జూలై 22

దక్షిణ జిల్లా అలంపూరులో గత 15 వ తేదీన దంపుడు బియ్యపు సహకార సంఘానికి ప్రారంభోత్సవము జరిగినది. సంఘాధ్యక్షులు శ్రీ గన్నమరాజు రాజేశ్వరరావు గారు అధ్యక్షతన సాయంకాలము బహిరంగ సభ జరిగినది. హైదరాబాదు నుండి వచ్చిన ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ ప్రతినిధి శ్రీ కె. ఆర్. థాకర్ గారు ప్రారంభోపన్యాసమిస్తూ, దంపుడు బియ్యపు పరిశ్రమ ప్రాధాన్యమును, గాంధీ మహాత్ముని ఆశయములను స్వతంత్ర భారత పౌరుల కర్తవ్యాలను వివరించారు. ప్రజలు ఈ పరిశ్రమ పునరుద్ధరణలో పూర్తిగా సహకరించి ఆరోగ్య భాగ్యములను పొందాలనీ మనమే ఉద్బోధించారు. కార్యదర్శి గారు యారం రామకృష్ణ శర్మ వందన సమర్పణతో సభ ముగిసినది. సభలో గ్రామప్రముఖులు, దంపుడు కార్మికులు పాల్గొన్నారు.

న్యూఢిల్లీ, జూలై 24

ప్రపంచ పత్రికలయాల [illegible] జాతీయ [illegible] 12 వ సమావేశం సంవత్సరం సెప్టెంబరు 7 వ తేదీ [illegible] శ్రీనగర్‌లో జరుగుతుంది. భారత పత్రికా ప్రతినిధి పత్రికాలయాల డైరెక్టరు శ్రీ కె. ఆర్. భార్గవా ఆ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

పిమో, జూలై 24

తంగా నదిలో నీటి మట్టం ఒక అడుగు తగ్గినట్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఎ. రామయ్య నేడు ఉదయం చెప్పారు.

Printed and Published by Srimati Seeta Yudhvir at Vir Milap Press, Mukarramjahi Road, Hyderabad, Editor; K.S. Subrahmanyam.

విజయవాడ మునిసిపాలిటీపై రిట్ పిటీషన్ల త్రోసివేత

హైదరాబాద్, జూలై 24

గత మే 22 వ తేదీన ఒక తీర్మానం ఆమోదించి "ఆంధ్రప్రభ" ప్రైవేటు లిమిటెడ్ విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ ప్రెస్‌లో 149 న్నర హెచ్. పి. కల ఒక ఎలెక్ట్రిక్ మోటారును స్థాపించుకొనటానికి అనుమతిచ్చిందనీ, అలాటి తీర్మానం చెల్లదనీ అంటూ అనుమానిపిల్ కౌన్సిల్ సభ్యుడు శ్రీ ఎస్. అప్పారావు పెట్టుకొన్న ఒక రిట్ పిటిషన్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తులు శ్రీ పి. చంద్రారెడ్డి, శ్రీ పి. జగన్మోహన రెడ్డి నేడు తోసివేశారు, దరఖాస్తుదారు ప్రతివాదులకు ఖర్చులుకూడా ఇచ్చుకోవాలని న్యాయమూర్తులు ఆదేశించారు

ఇలాటి యంత్రాలను నెలకొల్పటానికి మునిసిపాలిటీ వారు అనుమతిచ్చే ముందు జిల్లా మునిసిపాలిటీ చట్టం ప్రకారం ఆరోగ్య శాఖాధికారి, ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టర్ అనుమతిని పొందవలసి ఉంటుందనీ, ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ అనుమతి నివ్వటానికి నిరాకరించి నప్పటికీ మునిసిపాలిటీ యంత్రాలను స్థాపనకు అనుమతిచ్చినది. ఈ చర్య మునిసిపాలిటీ అధికారాలకు అతీతమైనదనీ, అందుచేత చట్ట విరుద్ధమైనదనీ దరఖాస్తుదారు వాదం.

న్యాయమూర్తులు తీర్పు నిస్తూ యంత్రాల స్థాపనకు మునిసిపాలిటీ అనుమతి నివ్వలేదనీ, ఆరోగ్యశాఖ, ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టరు అంగీకారం పొందిన తర్వాతనే ఆ తీర్మానం అమలులోకి వచ్చేదనీ అన్నారు. చట్ట నిబంధనలు పాటించకుండా ఆ తీర్మానం అనుమతి నివ్వటం లేదు. కొన్ని సందర్భాలలో తీర్మానం ఆమోదించటానికి మునిసిపాలిటీకి అధికారమున్నది. నాల్గవ సబ్‌సెక్షన్ ఇందుకు వ్యతిరేకం కాదు. నియమిత అధికారుల అంగీకారం పొందకుండా అనుమతినిస్తే తప్ప తీర్మానం చెల్లనేరదని అనటానికి వీలేదని అన్నారు.

అనుమతి ఇవ్వబడిందన్న భావంతో పిటిషన్ దాఖలు చేయబడి, ఆ తీర్మానాన్ని రద్దు చేయాలని కోరటం జరిగినదని, అందుచేత అనుమతి నివ్వటమే జరగనప్పుడు, తీర్మానాన్ని రద్దు చేయటమనే ప్రశ్నే లేదని న్యాయమూర్తులు అన్నారు.

కృశ్చేవ్‌తో నిక్సన్ సంభాషణలు

మాస్కో, జూలై 24

అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సన్, రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్‌ను నేడు క్రెమ్లిన్‌లో కలుసుకున్నారు. రష్యాలో పది రోజులపాటు పర్యటించడానికి గాను నిన్నటి రోజున నిక్సన్ ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంలో వారిద్దరి మధ్య ప్రథమ సమావేశం ఇదే.

శ్రీ కృశ్చేవ్ క్రెమ్లిన్‌లోని తన మంత్రి మండలి కార్యాలయంలో శ్రీ నిక్సన్‌కు ఆహ్వానం ఇచ్చారు.

అమెరికా ఉపాధ్యక్షునితో పాటు అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ సోదరుడు డాక్టర్ మిల్టన్ ఐసెన్‌హోవర్, అమెరికా రాయబారి ఎల్విన్ థాంప్సన్ కృశ్చేవ్‌ను కలుసుకున్నారు.

పైనమాలాకి ఒక అంగడి పూర్వం వారు రష్యా అధ్యక్షుడు శ్రీ వోరోషిలోవ్‌తో సంభాషించారు

నిక్సన్, కృశ్చేవ్‌ల వద్ద నేడు ఒక ఐదు గంటల సేపు సంభాషణలు జరుగుతాయనీ, ఆ సందర్భంలో నిక్సన్ కార్యక్రమం నిర్ణయం అవుతుందని భావిస్తున్నారు

మైసూర్, జూలై 24

కావేరిలో వరదల కారణంగా మైసూర్, బెంగుళూరు నగరాల మధ్య రాకపోకలు శ్రీరంగపట్నం వద్ద ఆటంకమేర్పడినది.

భారత, పాకిస్తాన్ వాణిజ్య చర్చలు

శనివారంనాడు ఫలితాల ప్రకటన సంభవం

న్యూఢిల్లీ, జూలై 23

పాకిస్తాన్, భారత దేశాల మధ్య వాణిజ్య ఒడంబడికల పరిశీలన సమావేశంలో భారతదేశం నుంచి ఇతోధికంగా బొగ్గును కొనాలనే ఉద్దేశాన్ని పాకిస్తాన్ ప్రతినిధివర్గం వెల్లడించినట్లు తెలుస్తున్నది.

అదనపు బొగ్గును రైలు మార్గం ద్వారా పశ్చిమ పాకిస్తాన్‌కు చేరవేయాలని వారు వాంఛించగా, రవాణా సౌకర్యాల లోపం వల్ల భారత ప్రభుత్వం అందుకు సిద్ధంగా లేనట్లు తెలుస్తున్నది.

భారత దేశంనుంచి అధికంగా సిమెంటును కూడా కొనాలని పాకిస్తాన్ ప్రతినిధి వర్గం తెలియ జేసినది. కాని చాలా తక్కువ ధరకు అడిగినట్లు తెలుస్తున్నది.

తూర్పు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల మధ్య వ్యాపార ప్రస్తావన కూడా సమావేశం ముగిస్తుందనగా చర్చకు వచ్చినదట. సరిహద్దు వ్యాపారం విషయమై పాకిస్తాన్ చాలా సంకుచితాభిప్రాయాలను ప్రకటించినట్లు తెలుస్తున్నది.

పై చర్చలు రేపు కూడా జరుగుతాయి. శనివారం నాడు చర్చల సారాంశం ప్రకటిస్తారని భావించబడుతున్నది.

ఛవాన్ రాజీనామా

ఇవ్వాలనే తీర్మానం

బొంబాయి కార్పొరేషన్ ఆమోదం

బొంబాయి, జూలై 23

"బొంబాయి, మైసూర్ సంయుక్త రాష్ట్రాల వివాదాలను పరిష్కరించాలనడంకు బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. ఛవాన్ తమ పదవికి రాజీనామా ఇవ్వాలని" కోరుతూ బొంబాయి కార్పొరేషన్ అధికారపార్టీ అయిన సంయుక్త మహారాష్ట్ర సమితి ప్రవేశపెట్టిన తీర్మానం నేడు ఆమోదించబడినదట. తీర్మానానికి 67 ఓట్లు, అనుకూలంగా 62 ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి.

కేంద్రం వైఖరి "సహించరానిది"

పట్టంథాను పిళ్ళై విమర్శ

త్రివేండ్రం, జూలై 23

ఢిల్లీ నుంచి నేడే ఇక్కడికి తిరిగి వచ్చిన పి. ఎస్. పి. నాయకుడు శ్రీ పట్టంథాను పిళ్ళై విలేకరులతో మాట్లాడుతూ "కేంద్ర ప్రభుత్వం ఇంకా అలేక సంగా ఉండటం సహించరాని విషయం" అని అన్నారు.

ఢిల్లీలో ప్రధాని, తదితరులతో తాము జరిపిన చర్చల గురించి ఇంకేమీ చెప్పదలచుకోలేదని ఆయన అన్నారు.

వార్తా చిత్రాలు

బొంబాయి, జూలై 24

ఆచార్య వినోబా భావే విజ్ఞప్తిని పురస్కరించుకుని గ్రామదానం క్రింద లభించిన ఒక గ్రామం తాలూకు దృశ్యాలను యీ నెల 24న దేశ వ్యాప్తంగా విడుదలైన ఫిల్మ్స్ డివిజన్ వార్తా చిత్రంలో చూడవచ్చును.

పంజాబు రాష్ట్రంలోని బూథియానాలో పారిశ్రామిక వాడ స్థాపన, ఒరిస్సాలోని మందీర అనకట్ట నిర్మాణం, ఆంధ్ర ప్రదేశ్‌లో గౌతమీ నదిపై వంతెన నిర్మాణం, ఒరిస్సా కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం, రుమేనియా పెడుతున్న భారత సాంకేతిక సిబ్బందికి సంబంధించిన దృశ్యాలుకూడా పైచిత్రంలో ఉన్నాయి.

కార్మికులకు పొదుపు సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నాలు, ప్రభుత్వ రంగాలలో జరుగుతున్న పలురకాల పనులు, కృషి యీ నెల 24న విడుదలయిన ఫిల్మ్స్ డివిజన్ డాక్యుమెంటరీ చిత్రంలో ప్రధాన ఇతివృత్తం. పారిశ్రామిక వసతివాడలు, తోట కార్మికులకు ఉచిత గృహాలు అన్ని హంగులుగల వసతిగృహాలు, ఉద్యాన పాఠశాలలు, పిల్లలకు ఉచిత భోజనం మొదలైన సౌకర్యాలను వివరించే దృశ్యాలు కూడా ఆ చిత్రంలో వున్నాయి

కండ్లకోయపేట రజక మహాసభ

వరంగల్, జూలై 24

వరంగల్ తాలూకా కండ్లకోయపేటలో శ్రీ మదిరి కొమరయ్య రజకుల సభ అధ్యక్షతన రజక మహాసభ జరిగినది విజయవాడ పట్టణ రజక సేవా సంఘ అధ్యక్షులు సభను ప్రారంభించారు సభానంతరం శ్రీ దయానంద నాట్య మండలి వారిచే "ఎల్లమదుకు" అను సాంఘిక నాటక ప్రదర్శన జరిగినది.

ఈ క్రింది కార్యవర్గం కూడా ఎన్నుకొనడం జరిగినది: శ్రీ యుతులు పాలబోయిన రాజు కొమురయ్య (అధ్యక్షుడు), కొల్లూరి చంద్రయ్య [ఉపాధ్యక్షులు] కొల్లూరి కట్టయ్య (కార్యదర్శి), కొల్లూరి రంగయ్య (ఉపకార్యదర్శి), కాగంటి కట్టయ్య (కోశాధికారి), కొల్లూరి బుచ్చిరాములయ్య, రాజయ్య పాలచయ్య, మాదయ్య, ఎన్. కొమురయ్య, అయిలయ్య (సభ్యులు) గా ఎన్నికైనారు.

లండన్‌లో సోషలిస్ట్ నాయకుల సమావేశం

లండన్, జూలై 23

బ్రిటన్, బెల్జియం, జెకోస్లొవాకియా, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ, తూర్పుజర్మనీ, ఇటలీ, పోలండ్, స్విడన్, రష్యా, యుగోస్లావియా దేశాలకు చెందిన సోషలిస్ట్ నాయకులు నిన్నటి దినం కామన్స్ సభ సంఘం కార్యాలయంలో సమావేశమైనారు.

యూరపియన్ దేశాలకు సంబంధించిన వివిధ సమస్యలను నాయకులు చర్చించారు.

ఫోనోగ్రాము సర్వీస్ సమాచారం

మద్రాసు, జూలై 24

ఫోనోగ్రాము సర్వీసును గురించిన సమాచారం తెలపడానికీ, ఫిర్యాదులను పరిశీలించడానికీ మద్రాసు నగరంలోని సెంట్రల్ టెలిగ్రాఫు ఆఫీసులో ఒక ప్రత్యేక టెలిఫోను ఏర్పాటు చేశాయి. ఆ టెలిఫోన్ నెంబరు 45667. అవసరమైన వారు ఆ టెలిఫోను నెంబరును పిలిచి మాట్లాడవచ్చు.

హైదరాబాద్, జూలై 24

మెహిందీ పీఠిలో వ్యభిచార వెలాలు క్రింద పోలీసులు 20 మంది స్త్రీలను నిర్బంధించారు. పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ కృష్ణకుమార్ స్వయంగా వూనుకొని దాడి జరిపించారు.

సివిల్ సర్జన్, ఉస్మానియా ఆసుపత్రి

డాక్టరు జి. పి. రామయ్య ఎం. బి. ఎఫ్. ఆర్. సి. ఎస్. (లండన్) గారట్లు తెలుపుచున్నారు: డాక్టర్ లుఖ్మాన్ గారి క్రొత్త షోరూం "జనతా ఆప్టిషియన్స్" నిజాంషాహి రోడ్డున గలదని చూచుట తటస్థించినది. చూపరుల నాకర్షించు సుఖదాయకమగు ఆధునిక వెలగల పనిముట్లతో ఉత్పాదమవుతున్నది, కంటి పరీక్షలు జరిపేటప్పుడు అనుభవశాలి, నాన్నేహితునికి కంటి అద్దములు కొరకు వారి వద్దకు పోయి కొంతసేపు గడపితిని. తనవద్దకు వచ్చిన కంటి రోగులను తగు సానుభూతితో పరిశీలించి బహు శ్రద్ధగా పనిచేయుట వీరి అలవాటు. దీనివల్లనే వీరి ఖ్యాతి ఇనుమడించినది. వృద్ధికి రావలసిన వ్యక్తి వీరి వద్ద గుణజ్ఞతము నేర్చుకొనవచ్చును. సం. డా. జి. పి. రామయ్య (సివిల్ సర్జన్, ఉస్మానియా ఆసుపత్రి తేదీ: 9-10-57.

వేలం అమ్మకం

హైదరాబాద్‌లో అడికెమెట్‌లో ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ ఎస్టేట్ ఆఫీసర్ వారి కార్యాలయావరదనున్న ఏడు వచ్చిన పీళ్ళు (కుంచాలు) బహిరంగ వేలంలో బుధవారం జూలై 29 న వేలం చేయబడును. వివరాలకు:

మదన్‌లాల్
ప్రొ॥ సెంట్రల్ ఆక్షన్ హౌస్
సుల్తాన్‌బజార్, హైదరాబాద్

నేడే చూడండి!
ఆల్‌ఫ్రెడ్ హిచ్‌కాక్ రచించిన
వెర్టిగో
విస్టావిజన్-టెక్నికలర్
జేమ్స్‌స్టీవర్ట్, కిమ్‌నోవక్
ప్లాజా సికిందరాబాద్
ఫోన్ : 6555

ప్రతి ఆటకీ థియేటర్లు ప్రేక్షకులతో నిండిపోతున్నాయి
షేక్ ముక్తార్ ప్రొడక్షన్స్ వారి
దో ఉస్తాద్
నటీనటులు: రాజ్‌కపూర్, మధుబాల, షేక్ ముక్తార్
దర్శకత్వం: తారాహరీష్ సంగీతం: ఓ. పి. నయ్యర్
దిల్‌షాద్ హైదరాబాద్ — నేడు, రేపు 4 ఆటలు: 12-5, 3-15, 6-15, 9-30
మినర్వా సికిందరాబాద్ — నేడు 8 ఆటలు: 3-15, 6-15, 9-30; రేపు 5 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30, రాత్రి 1-00
దిల్‌షాద్‌లో నేడు 11 నుంచి 1-00 మధ్య అడ్వాన్స్ బుకింగ్ గలదు
(N MA)
— దిల్‌షాద్ ప్రయివేట్ లిమిటెడ్ రిలీజ్ —

నేడే చూడండి!
నేడే చూడండి!!
ఆటలసమయాలు: 3-30, 6-30, 9-30
నేషనల్ ప్రొడక్షన్స్ వారి
గోపాలంటే అమ్మాయి
(తెలుగు)
ఈ చిత్రాన్ని నిన్న చూచిన వేలాదిమంది తక్కువ దు ఈ చిత్రం మంచి అనుభవ వ్యాసం, వినోదాత్మక చిత్రాన్ని చూడాలని ఒప్పుకున్నారు
ఇంకా వేలాది మంది పొగడుతున్నారు
నటీనటులు:
పద్మ, రాజబాబు, వర, శ్రీ జి. శేషగిరి, ఎస్. ఎస్. కృష్ణమూర్తి, మధురం, దొరస్వామి
ప్రభాత్-హైదరాబాద్
తర్వాత చిత్రం: లక్ష్మీ-వరంగల్
అజంతా-హైదరాబాద్
త్వరలో: పిక్చర్ పాలెస్-జహీరాబాద్
మహంకాళి జాతర కారణంగా అఖండాలో మాత్రం ఆదివారం 4 ఆటలు: 8-30, 6-30, 9-30, రాత్రి 12-30, సోమవారం ఉ॥ 10-30, 3-30 6-30, 9-30.
— మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్ —
(Bahar)

అత్యద్భుతమైన పౌరాణిక చిత్రమని ప్రేక్షకుల మన్ననలందుకుంటున్నది "రామభక్త హనుమాన్" "తిరుపతి" వంటి ఉత్తమ పౌరాణిక చిత్రాలను సమర్పించిన
బసంత్ పిక్చర్స్ వారి మూడవ తెలుగు చిత్రం
వీర ఘటోత్కచ
(గేవాకలర్ సీనులతో)
దర్శకత్వం: బాబూభాయ్ మిస్త్రీ
సంగీతం: చిత్రగుప్త
ప్యారడైజ్ సికిందరాబాద్
త్వరలో వస్తుంది — హైదరాబాద్
నేడు 3 ఆటలు: 3-30, 6-30 9-30
రేపు 5 ఆటలు: 3-00, 6-00, 9-00, రాత్రి 12-00 తెల్లవారుఝామున 3-00
సోమవారం 4 ఆటలు: 11-00, 3-00, 6-00, 9-30
— చిత్ర డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ —
(NIMA)